# అగ్రనేత

తెలుగు దిన పత్రిక


TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :306 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 10-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం

ఆదిలాబాద్,ఫిబ్రవరి9: గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లలో సేంద్రియ ఎరువు తయారు చేసి విక్రయిస్తే పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని పంచాయితీ అధికారులు పేర్కొన్నారు. సేకరించిన చెత్త నుంచి ఎరువుల తయారీకి కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గ్రామాల్లో సేంద్రియ ఎరువుల తయారీ ఓ ఉద్యమంలా చేపట్టాలన్నారు. గ్రామాల్లో చెత్తను ఉపయోగించి తయారు చేయడంలో సర్పంచ్‌లు ముందుకు రావాలన్నారు. పంచాయతీ సిబ్బంది ప్రభుత్వ అధికారుల ఆదేశానుసారంగా సెగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడిచెత్తను వేర్వేరుగా సేకరిస్తూ సేంద్రియ ఎరువు తయారు చేసి విక్రయిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. సేంద్రియ ఎరువును రైతులు వాడుకుంటే పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు.

## పీవీ నర్సింహారావు,చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు భారత రత్న..



న్యూఢిల్లీ,మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు భారతరత్నను ప్రకటించింది కేంద్రం. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్ర ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం ఇవాళ భారత రత్న అవార్డును ప్రకటించింది.దేశంలో: తెలంగాణ ముద్దుబిడ్డకు అరుదైన గౌరవం దకింది. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు భారతరత్న(భారతరత్న)ను ప్రకటించారు. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్ర ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం ఇవాళ భారత రత్న అవార్డును ప్రకటించింది. పీవీ నర్సింహారావుకు భారత రత్న ఇవ్వడం పట్ల ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. పీవీ ఓ మేధావి అని, రాజనీతజ్ఞుడు అని తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ కీర్తించారు. విభిన్న హోదాల్లో నర్సింహారావు పనిచేసినట్లు వెల్లడించారు. మరో మాజీ ప్రధాని చౌదరీ చరణ్ సింగ్‌కు కూడా భారతరత్న ఇచ్చి తమ ప్రభుత్వం గౌరవించిందన్నారు. రైతుల సంక్షేమం కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. శాస్త్రవేత్త స్వామినాథన్‌కు కూడా భారత రత్న ఇవ్వడం పట్ల ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు.

పీవీకి భారతరత్న తెలంగాణకు గర్వకారణం : పీవీ కుమార్తె వాణీదేవి

పి.వి.నరసింహారావు : మాజీ ప్రధాని, తెలుగు తేజం పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం ప్రశంసనీయమని ఆయన కుమార్తె వాణీదేవి స్వాగతించారు. పీవీకి భారతరత్న ఆలస్యంగా ప్రకటించినా సంతోషంగా ఉందని అన్నారు. పీవీకి భారతరత్న తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలతో పీవీ నరసింహారావు దేశాన్ని ముందుకు నడిపించారని కొనియాడారు. గొప్ప వ్యక్తులకు సన్మానం మన సంస్కారమని అన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించినందుకు ఆమె కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.ఇక మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, చరణ్ సింగ్, స్వామినాథన్‌లకు భారతరత్న ప్రకటించారు. ఇటీవల ఎల్ కే అద్వానీ, కర్పూరీ ఠాకూర్‌లకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌరపురస్కారం ప్రకటించింది.

## గవర్నర్‌తో ముప్పై మోసాలు, అరవై అబద్ధాలు చెప్పారు

హైదరాబాద్: గవర్నర్‌తో ముప్పై మోసాలు, అరవై అబద్ధాలు చెప్పారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి (ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి) విమర్శించారు. గవర్నర్ ప్రసంగంలో అరచేతిలో వైకుంఠం చూపించారు. మేనిఫెస్టోలోని అంశాలు గవర్నర్ ప్రసంగంలో లేవని, హామీ ఊసే సహాయం. ప్రగతి భవన్ గతంలో కూడా ప్రజా భవనేనని స్పష్టం చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌లో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. సింగరేణి కార్మికుల సమస్యలు తీర్చింది భవనే అన్నారు. సీఎం రేవంత్ కనీసం వారానికి ఒక్కసారి కూడా ప్రజావాణికి హాజరుకాలేదని. ఆరు గ్యారంటీల గురించి కాంగ్రెస్ గొప్పగా చెబుతుందని, గవర్నర్ ప్రసంగంలో కూడా అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక గ్యారంటీలో ఒక పరికరం మాత్రమే అమలు చేశారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.20 కోట్లు ఖర్చు చేస్తే రూ.60 కోట్లు ప్రచారం చేసుకున్నారని ఎద్దేశా చేశారు. 13 అంశాల్లో కేవలం రెండు మాత్రమే అమలుచేశారని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సులిచ్చారు.. బస్సుల సంఖ్య పెంచలేదు, ట్రిప్పులు పెంచలేదు. ప్రమాణ స్వీకారం రోజునే రైతు రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని తాము అడుగుతున్నామని చెప్పారు. ఆరున్నర లక్షల మందికిపైగా ఆటో డ్రైవర్ల జీవితాలు ప్రమాదంలో పడ్డాడు. రెండు నెలల్లో 21 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



మార్పు అంటే నంబర్ ప్లేట్లు మార్చడం కాదు..

హైదరాబాద్: తెలంగాణను ఎవ్వరు ఇవ్వలేదని, కొట్లాడి తెచ్చుకున్నామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి (ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి) అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని స్పష్టం చేశారు. ప్రగతి భవన్‌కు కంచెలు పెట్టమన్న కాంగ్రెస్.. అసెంబ్లీ ముందు కొత్త కంచెలు పెట్టిందని. యూనివర్సిటీ భూములు అగ్రికాల్చర్ తీసుకోవాల్సి ఉంది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. మార్పు అంటే నంబర్ ప్లేట్లు మార్చడం కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని సూచించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎరికైనా రూ.10 లక్షలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు.

## తెలంగాణపై పట్టుకోసం బిజెపి యత్నం

కరీంనగర్,ఫిబ్రవరి9: దేశవ్యాప్తంగా ఏర్పడిన సానుకూల వాతావరణంలో భాగంగా కరీంనగర్‌లోనూ బీజేపీ పట్ల గతం కంటే మెరుగైన పరిస్థితులు ఉన్నాయని ఆ పార్టీ నాయకత్వం భావిస్తున్నది. ఈ వాతావరణాన్ని మరింత సానుకూలంగా మార్చుకునేందుకు కేంద్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను కూడా ప్రజల వద్దకు చేర్చి వారు పొందుతున్న లబ్దిలో మోదీ ప్రభుత్వ వాటా కూడా ఉందనే అవగాహన కల్పించాలని భావిస్తున్నారు. నియోజకవర్గంలోని నాలుగు లక్షల హిందూ కుటుంబాలకు అయోధ్యలోని శ్రీరామ చిత్రపటాలను పంపిణీ చేయనున్నారు. గతంలో చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంతో తెలంగాణాలో బీజేపీ రూపురేఖలే మారిపోయాయి.. అదే తరహాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపడుతున్న ప్రజాహిత యాత్రతో నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించబోతోంది. రాబోయే ఎన్నికల్లో ఎంపీ సీటుతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం. రాష్ట్రంలో బీజేపీ పవనాలు వీస్తున్నాయి. 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకెళుతున్నాము. కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి మరోమారు లోక్‌సభపై బండి సంజయ్ ఆసక్తిగా ఉన్నారు. ఆయన ఇప్పటికే ప్రచారంలో బిజీగా ఉన్నారు. అలాగే యాత్రకు కూడా రంగం సిద్దం చేశారు. ఇకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా పోటీకి సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ జిల్లాలో భాజపాకు మంచి పట్టు ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన బండి సంజయ్ భారీగా ఓట్లను రాబట్టారు. అదే ఉత్సాహంతో కరీంనగర్ పార్లమెంట్ స్థానంను ఓటర్ల సహకారంతో దక్కించుకోవాలని బిజెపి భావిస్తోంది. ఇక్కడ బిజెపి ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు పోటీ చేస్తారన్న ప్రచారం ఉంది. కానీ సిట్టింగ్‌కే టిక్కెట్ అన్నది ఖరారు అయ్యింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టి కృషితో కరీంనగర్ భాజపా అభ్యర్థి బండిని మరోమారు గెలుపించు కోవాలని పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా మళ్లీ కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా భాజపా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి వివరించాలని బండి కార్యకర్తలకు సూచించారు. ఇదే ఎజెండాగా యాత్రకు సిద్దం అవుతున్నారు. అవినీతిరహిత పాలన భాజపా ద్వారానే సాధ్యమైందన్నారు. సంస్థాగత నిర్మాణంలోని లోపాలను సవరించుకొని కార్యకర్తలను పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఎరువుల కార్మాగారం ఏర్పాటు ప్రధాని మోదీతోనే సాధ్యమైం దన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో మరోదఫా విజయం సాధిస్తామని బండి సంజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో పట్టు సాధించాలని బీజేపీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో బీజేపీ అత్యధిక పార్లమెంట్ స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించింది. కరీంనగర్‌లో మళ్లీ విజయ సాధించేందుకు సిట్టింగ్ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ప్రజాహిత



యాత్ర పేరిట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో పర్యటించాలని నిర్ణయించారు. తొలి విడతలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలలో 119 కిలో మీటర్ల యాత్ర చేసేందుకు ఆయన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. 10న కొండగట్టులో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేడిపల్లి నుంచి సంజయ్ తన యాత్రను ప్రారంభించా లని నిర్ణయించుకున్నారు. 119 కిలోమీటర్ల ఈ యాత్రను సిరిసిల్ల జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న తంగళ్లపల్లిలో ముగింపు సభను నిర్వహించనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేలోగానే తన యాత్రను పూర్తి చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు రోజుల చొప్పున యాత్ర ఉండేలా రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసుకున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లోని అన్ని మండలాలను చుట్టివచ్చేలా, అత్యధిక సంఖ్యలో గ్రామాల్లోకి వెళ్ళి ప్రజలతో మమేకం కావాలని, వారి సమస్యలను అడిగితెలుసుకొని పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకోవాలని ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం వెచ్చించిన నిధులను, అలాగే కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తారు. ప్రతి గ్రామంలో ఆ గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా అందించిన నిధుల వివరాలను తెలుపుతూ ఫ్లెక్సీలను, హోర్డింగ్‌లను ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్రం నుంచి వస్తున్న నిధులపై అవగాహన కల్పించనున్నారు. అన్ని మండలాలతోపాటు మున్సిపాలిటీలు కవర్ అయ్యేలా రూట్‌మ్యాప్‌ను రూపొందించుకుంటున్నారు. ఈనెల 10న తొలి విడత పాదయాత్రను కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో పూజలు నిర్వహించి మేడిపల్లి మండల కేంద్రం నుంచి ప్రారంభిస్తారు. అక్కడ నుంచి కొండాపూర్, రంగాపూర్, బీమారం, మన్నెగూడ, బొమ్మెన, దూలూరు, సిరికొండ, కథలాపూర్ గ్రామాల వరకు యాత్ర నిర్వహిస్తారు. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వాహనాల్లో వెళుతూ గ్రామాల్లో ప్రజలందరిని కలుస్తూ పాదయాత్ర నిర్వహిస్తారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 90వేల పైచిలుకు మెజారితో గెలుచుకున్న కరీంనగర్ స్థానంలో ఈసారి భారీ మెజార్టీని సాధించి బీజేపీ కంచుకోటగా మార్చుకోవాలని భావిస్తున్నారు.

## మార్చి రెండవ వారంలో ఎన్నికల నగారా ?



హైదరాబాద్,త్వరలో లోక్‌సభ ఎన్నికల నగారా మోగనుంది. ముందస్తు ఎన్నికల ఊహాగానాలకు చెక్ పెడుతూ.. మార్చి రెండో వారంలోనే పార్లమెంట్ ఎన్నికలు, 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సన్నాహాలు చేస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టిన ఎలక్షన్ కమిషన్ పలు రాష్ట్రాల్లో పర్యటించేందుకు సిద్ధమవుతోంది.త్వరలో లోక్‌సభ ఎన్నికలతో దేశంలో ఎన్నికల మూడ్ నెలకొంది. ముందుస్తు ఎన్నికలు జరగొచ్చంటూ జోరుగా ప్రచారం సాగింది. ఫిబ్రవరి తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు వచ్చే అవకాశముందన్న ఊహాగానాలు జోరందుకున్నాయి. అయితే.. ఈ ప్రచారానికి చెక్ పెడుతూ మార్చి రెండో వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని వెల్లడించాయి ఎలక్షన్ వర్గాలు. అయితే.. గతసారి 2019లో జరిగిన ఎన్నికలకు కూడా మార్చి 10వ తేదీన షెడ్యూల్ ప్రకటించింది కేంద్ర ఎన్నికల సంఘం.ఈ సారి కూడా అదే తరహాలో ఎన్నికలు నిర్వహించేందుకు దృష్టి సారించిన అధికారులు పలు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు ఒరిస్సాకు వెళ్లనుండగా.. ఆ తర్వాత బీహార్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, యూపీలో పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సిన జమ్మూకశ్మీర్‌లోనూ కేంద్ర ఎన్నికల సంఘం పర్యటించనుంది.ఇప్పటికే ఏపీలో పర్యటించిన ఈసీ.. అక్కడి పరిస్థితులపై పరిశీలించింది. రాష్ట్రంలో రాజకీయంగా నెలకొన్న సమస్యలను పలు పార్టీల నేతలు ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. అయితే.. ఎన్నికల షెడ్యూల్ వచ్చే నాటికే టెన్త్, ఇంటర్ పరీక్షలు కూడా జరిగే అవకాశం ఉండగా.. ఏపీలో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న దానిపై ఇంకా క్లారిటీ లేదు. ఇప్పటి వరకూ వచ్చిన సర్వేల ఆధారంగా చూస్తే.. ఏపీలో ఈసారి టిడిపి–జనసేన కూటమి అధికారం లోకి రానుంది. మరోవైపు వైసీపీకి ఫేవర్ గానూ పలు సర్వేలు వెల్లడయ్యాయి. వైసీపీలో సిట్టింగులకు అధిష్ఠానం మొండిచేయి చూపడంతో.. పార్టీకి పలువురు నేతలు రాజీనామాలు చేసి.. టిడిపి, జనసేన పార్టీల్లో చేరారు. మరికొందరు నేతలు సైతం పక్కచూపులు చూస్తున్నారు. కొందరికి పోటీ స్థానాలను మార్చడం, మరికొందరికి అసలు టిక్కెట్టే ఇవ్వకపోవడంతో అధిష్ఠానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పైకి పార్టీ ఏది చెప్తే అది చేస్తామంటూనే.. తమ అనుచరుల వద్ద పార్టీపై అసంతృప్తిని బయటపెడుతు న్నారు. పార్టీకోసం ఎంత సేవచేసినా.. ఇప్పుడు అసలు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

### రాజ్యసభలో క్షమాపణలు చెప్పిన ఎంపీ జయా బచ్చన్..

న్యూఢిల్లీ: ఎంపీ జయాబచ్చన్(జయా బచన్) రాజ్యసభలో క్షమాపణలు చెప్పారు. తన చివరి ప్రసంగం సందర్భంగా ఆమె చేతులో జోడించి సారీ చెప్పారు. ఎంపీ జయాబచ్చన్ సాధారణంగా ఎప్పుడూ కోపంగా ఉంటుంది. ఆమె మాట తీరు కూడా కఠినంగా ఉంటుంది. ఇటీవల రాజ్య సభ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్‌పై కూడా ఆమె ఆవేశంలో కామెంట్ చేశారు. అయితే ఫేర్‌వెల్ స్పీచ్ సందర్భంగా జయాబచ్చన్ మాట్లాడుతూ.. తానో షార్ట్ టెంపర్ వ్యక్తినన్నారు. ఎవర్నీ బాధ పెట్టడం తన ఉద్దేశం కాదన్నారు.ఎందుకు ఎప్పుడూ ఆవేశానికి లోనవుతుంటావని అందరూ తనను ప్రశ్నిస్తారని, కానీ అది తన స్వభావం అని, దాన్ని మార్చుకోలే

## మీరు విపక్షం మైండ్ సెట్ మార్చుకోండి



హైదరాబాద్ : ఇంకా వాళ్లు అధికారంలో ఉన్నాం అనుకుంటున్నారు.. మైండ్ సెట్ మార్చుకోండి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికు రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. ఆర్టీసి ఉద్యోగులు ధర్నా చేస్తా బీఆర్ఎస్ సర్కార్ అప్పుడు పట్టించుకోలేదని గుర్తు చేశారు. 21 మంది ఆటో డ్రైవర్ లు ఆత్మ హత్యలు చేసుకున్నారు అని సభను తప్పు దారి పట్టిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ఉచిత బస్సు ప్రయాణం వ్యతిరేకిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఫూడల్స్ ఇవాళ ఆటోలలో వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో కార్మికులను అవమానిస్తున్నారని తెలిపారు. ఇంకా వాళ్లు అధికారంలో ఉన్నాం అనుకుంటున్నారని, మైండ్ సెట్ మార్చుకోవాలని సూచించారు. తెలంగాణ కోసం ప్రాణం ఇచ్చిన వాళ్ళను పట్టించుకోలేదు వాళు ్ళ అని మండిపడ్డారు.ఆటో వాళ్ళ గురించి మట్లాడుతున్న వారు చాలన్ పేరుతో ఆటో వాళ్ళను వేధించింది మీరు అని గుర్తు చేశారు. బస్సు దగ్గరికి ఆటో లోనే వచ్చేదని, మహిళలకు ఉచిత బస్సు వద్దా చెప్పండి? అని ప్రశ్నించారు. బెంజ్ కార్లో తిరిగే మీరు ఇప్పుడు ఆటో ఎక్కారూ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యూడల్స్ మీరు.. ఇప్పుడు ఆటో ఎక్కారు అంటూ మండిపడ్డారు. ఆటో కార్మికులను రెచ్చగొట్టొద్దు అంటూ ఆత్మహత్యలకు ప్రోత్సహించెట్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ సొమ్ము అంతా వరంగల్ లో ఒకరు.. కరీంనగర్ లో ఒకరు.. ఆర్మూర్ లో ఒకరు అనుభవిస్తున్నారని, ఇప్పుడు మట్లాడుతున్నారు బీఆర్ఎస్ వాళ్ళు మాట్లాడుతున్నారని తెలిపారు.

## ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీ.. సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం..

హైదరాబాద్, ప్రస్తుతం ఉన్న ఇసుక పాలసీ అవినీతికి నిలయంగా మారిందని, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడంతో పాటు ప్రజల అవసరాలను తీర్చేలా కొత్త విధానాన్ని రూపొందించాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం మైన్స్ అండ్ జియాలజీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనధికారిక ఇసుక తవ్వకాలు, ఇసుక అక్రమ రవాణాను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. 48 గంటల్లో అధికారులంతా తమ పద్ధతులను మార్చుకోవాలన్నారు. రెండ్రోజుల తర్వాత విజిలెన్స్, ఏసీబీ అధికారులను నియమించి అన్ని జిల్లాల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఏ అధికారినీ వదిలిపెట్టొద్దని, అన్ని రూట్లలోని టోల్ గేట్ డేటా ఆధారంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న లారీలను గుర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఇసుక రీచ్ లు, డంప్ లను కూడా తనిఖీ చేయాలన్నారు."ఏదైనా అవకతవకలు గమనించినట్లయితే, కేవలం జరిమానా విధించడం సరిపోదు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం నిజామాబాద్, వరంగల్ రూట్లలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. 83 ఇసుక లారీలను తనిఖీ చేయగా 22 లారీలు అనధికారమైనవిగా గుర్తించారు. ఒకే పర్మిట్, ఒకే రిజిస్ట్రేషన్ నంబర్‌తో దాదాపు నాలుగైదు లారీలు ఇసుకను తరలిస్తున్నట్లు



గుర్తించారు. ఈ లెక్కన 25 శాతం ఇసుక అక్రమ రవాణా జరిగిందని తెలిపారు.హైదరాబాద్ శివార్లలో అనధికారికంగా నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్లను సీజ్ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సెల్లార్‌ల కోసం ఆరు అడుగుల కంటే ఎక్కువ గుంతలు తవ్వితే నిబంధనల ప్రకారం పన్ను వసూలు చేయాలని, ఇంటిగ్రేటెడ్ ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా అటువంటి నిర్మాణాల భవనాల అనుమతులను శాఖతో సమకాలీకరించాలని ఆయన అన్నారు.గ్రానైట్ మరియు ఇతర క్వారీలకు సంబంధించిన కేసులు మరియు కేసులను నిర్వహించే ఏజెన్సీలు, వాటి ప్రస్తుత స్థితితో పాటుగా అధికారులు నివేదికను అందించాలని ఆయన కోరారు.

## సంపాదకీయం

శనివారం 10-02-2024

# ధరల నియంత్రణలో ప్రభుత్వాల విఫలం !

దేశంలో ఆహారధాన్యాల సేకరణ,వ్యవసాయ విధానంలో మార్పులు రానంత వరకు ..వాటి ధరలు అనూహ్యంగా పెరుగుతూనే ఉంటాయి. తాజాగా దేశంలో బియ్యం ధరలు చుక్కలనంటాయి. కర్నూలు సోనా బియ్యం కిలో 70కి చేరువలో ఉన్నాయి. ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఎక్కడా కఠిన చర్యలు కానరావడం లేదు. భారత్ బియ్యం కిలో 29కే అందిస్తామని ప్రకటించినా ధరల్లో మార్పు కానరావడం లేదు. ఇబ్బడిముబ్బడిగా వరిధాన్యం పడుతున్నా..బియ్యం ధరలు ఎందుకు పెరుగుతున్నాయో ఆలోచన చేయడం లేదు. ఒక్క బియ్యం ధరలే కాదు..ఉప్పులూ..పప్పుల ధరలు కూడా విపరీతంగా పెరిగి పోతున్నాయి. ధరల నియంత్రణ తమ పనికాదన్న రీతిలో ప్రభుత్వాలు ఉన్నాయి. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఇదేనా వికసిత భారత్ అని ఆలోచించాలి. అందమైన ప్రకటనలతో ఎంతోకాలం ప్రజలను మోసపుచ్చలేం. వ్యవసాయ, అనుబంధ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, ఆహారధాన్యాల దిగుమతులను పూర్తిగా తగ్గించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. అందుకే ఎంతగా శ్రమించినా రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ప్రజలకు తక్కువ ధరలకు బియ్యం లభ్యం కావడం లేదు. కార్పోరేట్ దిగ్గజాలకు ఇస్తున్న ప్రాధాన్యం మన దేశంలో రైతులకు ఇవ్వకపోవడం కారణంగా వ్యవసాయం అనుకున్న రీతిలో ముందుకు సాగడం లేదు. ఆదానీ, అంబానీలకు మద్దతు ఉన్నంత మాత్రాన దేశం అభివృద్ధి చెందదు. సామాన్య రైతులను ఆధారం చేసుకుని మన విధానాలు మార్చుకోవాలి. దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలు ఎప్పుడూ మోసోపోతూనే ఉన్నారు. ఈ పరిస్థితి మారాల్సి ఉంది. సాగు చట్టాలను రద్దు చేసినా...రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలను పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయలేదు. నిజానికి ఈ రెండు రంగాలను బలోపేతం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాగలదు. అలాగే దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరగాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుంటే తప్ప ఇది సాధ్యం కాదు. గోదాముల్లో పేరుకు పోతున్న ధాన్యం ప్రజలకు అందడం లేదు. దేశంలో నేటికీ పేదప్రజలు ఆకలితో అలమటిస్తున్న దుర్భర పరిస్థితులు దాపురించాయి. వాళ్ళ దగ్గర కొనుగోలుశక్తి లేకపోవడమే దీనికి కారణం. వీరంతా తమ ఆరోగ్య సంరక్షణకి, గృహ వసతికి, బిడ్డల చదువులకు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. అంటే ఈ రంగాలను కూడా పేదలకు చేరువ చేయాల్సిన అవసరం ఉంది. ఆర్థిక వ్యవస్థలో వినిమయాన్ని పెంపొందించడం జరగాలంటే ప్రజా సంక్షేమ రంగాల్లో కేటాయింపులను పెంచాలి. దేశంలో ఎఫ్‌సిఐ వద్ద ఆహార ధాన్యాల నిల్వలు అలాగే పడివున్నాయి. కానీ ప్రజల కొనుగోలుశక్తి లేకపోవడంతో అధిక ధరలు దాడి చేస్తున్నాయి. నిజానికి సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. కాని బడ్జెట్‌లో సంక్షేమ రంగాలకు గతంలో ఉన్న కేటాయింపులకు సైతం కోతలు పెట్టింది. తలసరి వాస్తవ వినిమయంలో పెరుగుదల 5శాతం కన్నా తక్కువగానే ఉంది. ఇది జిడిపి వృద్ధి రేటు కన్నా తక్కువ. ఉపాధి హామీ పథకానికి కేటాయింపుల సంగతి అలావుంచితే దానిని ప్రాధాన్య రంగాలకు వినియోగించివుంటే బాగుండేది. వ్యవసాయరంగానికి అనుసంధానం చేయాలన్న డిమాండ్లను పట్టించుకోవడం లేదు. దేశంలో 81 కోట్లమందికి నెలకు 5 కిలోల చొప్పున ఆహారధాన్యాలను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రభుత్వం చాలా గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. అంటే ఇంకా ప్రజల కొనుగోలు శక్తి పెరగలేదని ఈ పథకం వల్ల అర్థం చేసుకోవచ్చు. విద్య, వైద్యం రంగాలకు కేటాయింపుల్లో నామమాత్రపు పెరుగుదల చూపించారు. కాని పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఫలితంగా ఈ రంగాలు వాస్తవం గా గతం కన్నా తక్కువ కేటాయింపులనే పొందనున్నాయి. ఉత్పత్తి సామర్ధ్యాన్ని పూర్తిగా ఉపయోగించు కోవడం కాని, మౌలిక వసతులను సంపూర్ణంగా ఉపయోగించుకో గలగడం కాని జరగడం లేదు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం లేదు. పైగా దేశ ఆర్థిక వ్యవస్థ మనుగడ కూడా ప్రమాదంలో పడిపోతుంది. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడనంత కాలం ఆర్థిక వ్యవస్త చితికిపోతూనే ఉంటుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరగనంత కాలం ఈ పరిస్థితి తప్పదు. అప్పుడు ఈ ఆర్థికవృద్ధి లక్ష్యానికే అర్థం లేకుండా పోతుంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపుల్లో కోత పడిందో, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజాసంక్షేమం విషయంలో వెనకాడతాయి. ఆర్థిక వసరులను ఈ విధంగా కావాలనే కేంద్రం చేతుల్లో మరింత ఎక్కువగా ఉంచుకోవడం ద్వారా ఫెడరల్ వ్యవస్థను కేంద్రం మరింత బలహీనపరుస్తోంది. ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయడం వలన నేరుగా శ్రామిక ప్రజలు లబ్ది పొందుతారు. ప్రజా సంక్షేమానికి చేసే ఖర్చు ఆర్థిక వ్యవస్థ మీద చేసిన ఖర్చుకి మించి కొన్ని రెట్టు ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుంది. అదే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు చేస్తే ఆ విధమైన ప్రభావం ఉండదు. అంటే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు పెంచడం కన్నా సంక్షేమం మీద ఖర్చు పెంచితే ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఎక్కువ ఉపాధి కల్పన జరుగుతుంది. పెట్టుబడి వ్యయాన్ని పెంచినంత మాత్రాన దేశంలో ఉపాధి కల్పన జరిగిపోతుందని అనుకోరాదు. దేశీయంగా ఆ పెట్టుబడి వ్యయాన్ని వినియోగించగలిగిన పరిస్థితి ఉంటే మనదేశంలో ఉపాధి కల్పన పెరుగుతుంది. అంతేకాని విదేశీ దిగుమతులకోసం పెట్టుబడి వ్యయాన్ని ఎక్కువ కేటాయిస్తే ఉపాధి అదనంగా పెరిగేది చాలా స్వల్పమే. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేలా కార్యాచరణ జరగాలి. గ్రామాల్లో ఆర్థిక కార్యకాలపాలకు ప్రాధాన్యం పెరగాలి. అలా జరగాలంటే వ్యవసాయం, అనుబంధ రంగాలను ఆదుకోవాలి. అందుకు ప్రోత్సాహకాలు పెరగాలి. దేశీయంగా పండించే పంటలను ప్రోత్సహించి, అందుకు అనుగుణంగా దిగుమతులపై ఆంక్షలు విధించుకోవాల్సిందే.

# రిజర్వేషన్ కోటాలో వివక్ష చూపకూడదు

న్యూఢిల్లీ,దేశంలో: రాష్ట్రప్రభుత్వానికి నచ్చిన వర్గాలకు రిజర్వేషన్లు అందించడంలో రాష్ట్రప్రభుత్వాలు సెలెక్టివ్‌గా(తనకు నచ్చిన వారిని గుర్తించడం)ఉండరాదని, ఎందుకంటే అదిప్రమాదకరమైన బుజ్జగింపు ధోరణికి దారి తీస్తుందని రిజర్వ్‌డ్ కేటగిరీల్లో ఉపవర్గీకరణ అధికారం ఉందా అనే అంశంపై విచారిస్తున్న సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. చంద్రచూడ్ ఆక్షేపణని ఏడుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం అభిప్రాయపడింది. ఎన్నో వెనుకబడిన వర్గాలు ఉండగా ఒకటి రెండు వర్గాలకు ఆ సదుపాయాన్ని అందించాలని రాష్ట్రప్రభుత్వాలు భావించడం సరికాదని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతేకాదు ఒక రాష్ట్రం కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తే, మరో రాష్ట్రం వేరే వర్గాలకు ఆ సదుపాయం కల్పించే ప్రమాదం ఉందని, దీనివల్ల గందరగోళ పరిస్థితులు ఎదురు అవుతాయని అభిప్రాయపడింది. ఆ ప్రయోజనాలు లభించని వారు కోర్టులో సవాలు చేసే అవకాశం ఉంది. కాగా ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలకు, ప్రభుత్వ ఉద్యోగాలకు రిజర్వేషన్లు ఇవ్వడం కోసం ఎస్‌సి, ఎస్‌టిలలో ఉపకులాల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందా అనే న్యాయపరమైన అంశంపై తీర్పు సుప్రీంకోర్టు గురువారం వాయిదా వేసింది.ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అనుమతిని ఏడుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం ఈ అంశంపై విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. అటార్నీ జనరల్ ఆర్ వెంకట రమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్‌తో పాటుగా ఈ అంశంపై పిటిషన్లు దాఖలు చేసిన వివిధ రాష్ట్రప్రభుత్వాల తరఫు న్యాయవాదుల వాదనలు వినబడ్డాయి. పంజాబ్, హర్యానా హైకోర్టు 2010లో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన ప్రధాన పిటిషన్‌తో కలిపి మొత్తం 23 పిటిషన్లను ధర్మాసనం విచారిస్తోంది.ధర్మాసనంలో న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, విక్రమ్ నాథ్,



బేలా ఎం త్రివేది, పంకజ్ మిథల్, మనోజ్ మిశ్రా, సతీశ్ చంద్ర మిశ్రా ఉన్నారు. బలహీనమైన వారికి ప్రాధాన్యత ఇచ్చేందుకు కేంద్ర జాబితాలోని షెడ్యూల్డ్ కులాలు, ఫెడ్యూల్డ్ తెగల ను రాష్ట్రాల వారిగా ఉప వర్గీకరించినట్లు 2020లో న్యాయమూర్తి( రిటైర్డ్) అరుణ్ మిశ్రా నిషేధానికి ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పు ఇచ్చింది. అయితే ఈ బెంచ్ తీసుకున్న అభిప్రాయం 2004లో ఇవి చిన్నయ్యవర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు భిన్నంగా ఉంది. ఈ తీర్పు ప్రకారం రాష్ట్రాలు ఏకపక్షంగాషెడ్యూల్డ్ కులాల తరగతిలో మ రో తరగతిని చేర్చడానికి అనుమతించడం అనేది రాష్ట్రపతి ఉ ంటుంది. ఒకే అంశంపై రెండు బెంచ్‌లు భిన్నమైన తీర్పులు ఇచ్చిన నేపథ్యంలో ఈ అం శాన్ని విస్తృత ధర్మాసనానికి నివేదించాలని అరుణ్ మిశ్రా ఆమోదాన్ని ఐదుగురు సభ్యుల ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ అంశంపై ఏడుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం విచారణ జరుపుతోంది.

# శిబాలకృష్ణ అక్రమాస్తులపై ఇడి దృష్టి

హైదరాబాద్,హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాయి. ఈడీతోపాటు ఐటీ అధికారులు రంగంలోకి దిగనున్నారు. శివబాలకృష్ణ ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టులను తమకు ఇవ్వాలని ఏసీబీకి ఈడీ లేఖ రాసింది. మనీలాండరింగ్ కోణంలో ఆయనను విచారించనుంది. మరోవైపు శివబాలకృష్ణ బినామీ ఆస్తులపై కూడా ఐటీ అధికారులు విచారణ చేపట్ట నున్నట్లు తెలుస్తున్నది. అధికారాన్ని ఉపయోగించుకుని భారీగా అక్రమాస్తులను కూడబెట్టిన శివబాలకృష్ణను ఏసీబీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏసీబీ కస్టడీ బుధవారంతో ముగిసింది. 8 రోజుల కస్టడీలో చేపట్టిన విచారణలో రూ.250 కోట్ల అక్రమాస్తులను గుర్తించారు. శివబాలకృష్ణ బంధువుల పేరిట 214 ఎకరరాల వ్యవసాయ భూములు రిజిస్టర్ అయినట్టు తేలిందని అధికారులు తెలిపారు. జనగామ జిల్లాలో 102, యాదాద్రి భువనగిరి జిల్లాలో 66, నాగర్‌కర్నూల్ జిల్లాలో 38, సిద్దిపేటలో 7 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు వెల్లడించారు. తెలంగాణలో 29, ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, విశాఖపట్నంలో 3 ఓపెన్ ఎలాట్లతోపాటు రూ.30.3 కోట్ల విలువైన 7 ఎలాట్లు, 3 విల్లాలను గుర్తించినట్టు తెలిపారు. బ్యాంకు లాకర్‌లో ఉన్న 18 తులాల బంగారం, ఓ పాస్‌బుక్‌ను జప్తు చేశామన్నారు.

# కుల గణన ఆవశ్యకత...



న్యూఢిల్లీ,భారతీయ సమాజంలో కులం అంతర్భాగం. కులం అనేది సమాజంలోని వ్యక్తులను వివిధ సామాజిక దొంతరలుగా విభజించే వ్యవస్థ. కుల వ్యవస్థ వ్యక్తి పుట్టుకతో నిర్ణయించబడిన వర్గ నిర్మాణం. వ్యక్తిగత జీవనశైలి ద్వారా, సాధించే సామాజిక గౌరవం ద్వారా కులం ప్రాథమికంగా నిర్వహించబడుతుంది. భారత ప్రభుత్వం పార్లమెంటులో తెలిపిన వివరాల ప్రకారం దేశంలో 3000 కులాలు 25,000 ఉప కులాలు ఉన్నాయి. నిజానికి భారత దేశంలో పని చేస్తున్న కుల వ్యవస్థను జాతి అంటారు. వేదకాలంలో నాలుగు వర్ణాలు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా ఉండేవి. వర్ణాల నుండే కులాల ఏర్పడ్డాయని వాదనా వుంది. క్రీ.పూ 1500లో ఆర్యులు భారత దేశానికి వచ్చారు. సామాజిక, చారిత్రక సిద్ధాంతం ప్రకారం భారత దేశంలో కుల వ్యవస్థ ఆర్యుల రాకతో కనిపిస్తోంది.భారత దేశంలో మొట్టమొదటిసారిగా 1872లో జనాభా లెక్కలు ప్రారంభం అయ్యాయి. సామాజిక, -ఆర్థిక, కులగణన ఎస్ఇసిసి మొట్టమొదట 1931లో జరిగింది.ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై సేకరించడం, లేమి సూచికలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. 1941లో కూడా కులగణన చేయాలనే అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించిన సమాచారాన్ని సేకరించింది. కానీ రెండో ప్రపంచ యుద్ధం వల్ల ఆ విషయం బయటపెట్టలేకపోయింది. 1951 తర్వాత జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కులగణన సేకరణను నిలిపివేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది.1951 నుండి 2011 వరకు స్వతంత్ర భారత దేశంలోని ప్రతీ జనాభా గణనలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి ప్రచురించారు. దేశ వ్యాప్తంగా బిసిలు 52% ఉన్నారన్న మండల్ కమీషన్ రిపోర్ట్ కూడా 1931 కులగణనను ఆధారంగా చేసుకుని చేసినవే. రిజర్వేషన్లు 50% దాటకూడదని నిబంధన దృష్టిలో ఉంచుకొని ఒబిసిలకు 27% రిజర్వేషన్లను మండల కమీషన్ నిర్ధారించింది.

### సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం

నేషనల్ శాంపిల్ సర్వే 2011 -12 లెక్కల ప్రకారం అగ్ర కులాలతో పోల్చినప్పుడు బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు చాలా వెనుకబడి ఉన్నారని తెలుస్తున్నది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2016- 17 ప్రకారం దేశంలో 28% ప్రజలు మల్టీ డైమెన్షనల్ పార్టీ పరిధిలో ఉన్నారు. ఎస్టీలు 50% ఎస్సీలు 33% ఒబిసిలు 27% పేదరికంలో ఉన్నారు. నేషనల్ శాంపిల్ సర్వే 2017 -18 ప్రకారం విద్యారంగంలో ఎస్‌టిలు 3%, ఎస్‌సిలు 4%, ఒబిసిలు 6%, జనరల్ క్యాటగిరి 12% గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్స్‌లో జనరల్ కేటగిరీలో 3%, ఒబిసిలో 1% మాత్రమే వున్నారు. ఉపాధి రంగం జనరల్ కేటగిరిలో 30%, ఒబిసిలో 20%, ఎస్‌టిలు 12% మాత్రమే స్థిరమైన ఉద్యోగాలు పొందుతున్నారు. రోజువారీ కూలీలు ఎస్‌టిలు 29%, ఎస్‌సిలు 38%, ఒబిసిలు 20%, జనరల్ కేటగిరీలో 11% మాత్రమే ఉన్నారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 2021 లెక్కల ప్రకారం 52.7% మంది జనరల్ కేటగిరికి చెందిన వారు ఉన్నారు. అందులో కూడా అధిక వేతనం అందుకునే ఉన్నత ఉద్యోగాల్లో 64% పైగా జనరల్ కేటగిరీ వారే ఉన్నారు. ఈ ప్రకటనలోని కేంద్ర ప్రభుత్వ ఆధీనం అధికారికంగా వెల్లడించినవే. వీటిని క్షుణ్ణంగా గుర్తించే అన్ని రంగాల్లో జనరల్ కేటగిరి వారితో పోల్చితే ఒబిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు ఆర్థికంగా, సామాజికంగా చాలా వెనుకబడ్డారని అర్థమవుతుంది. భారతీయ సమాజం సమగ్ర రూపాలన్నా, చివరి సమాజంలో ఉన్న సామాజిక, ఆర్థిక వ్యవస్థ నిర్మూలించి అసమానతలు తగ్గించాలా, దేశంలో కుల నిర్మూలన చేయాలన్నా సమాన పంపిణీ, వెనుక పథకాల రూపకల్పనకు కులాల సమగ్ర సమాచారం.నవంబర్ 25 1949 లో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ తన ఉపన్యాసంలో 'ప్రతి మనిషికి ఓటు, ప్రతి మనిషికి ఓటు ఓటుకు సమాన విలువ ఇవ్వడం ద్వారా రాజకీయ రంగంలో సమానత్వాన్ని సాధించాం. సాంఘిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం సాధించాలి, భవిష్యత్తు పాలకులు అందుకు కృషి చేయాలి' అని అన్నారు. సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం కులగణన ఆవశ్యకం. భారత రాజ్యాంగం కూడా కులగణనను నిర్వహించడాన్ని సమర్థిస్తోంది. ఆర్టికల్ 340 ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులను పరిశోధించే ప్రభుత్వాలు, తీసుకోవలసిన చర్యలకు సంబంధించి సిఫార్సులు చేయడానికి ఒక కమీషన్‌ను నియమించాలని ఆదేశించింది.

### రాజకీయ పార్టీల వైఖరి

2018లో పార్లమెంట్ సాక్షిగా అప్పటి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత దేశంలో రాబోయే జనగణనలో కులగణన తప్పకుండా హామీ ఇచ్చారు. ప్రస్తుతం బిజెపి పార్టీ కులగణనను వ్యతిరేకిస్తోంది. 2021లో పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం రాబోయే జనాభా గణనలో ఎస్‌సి, ఎస్‌టి కులగణన మాత్రమే ప్రకటించింది, ఒబిసి గణన చేయమని స్పష్టం చేసింది. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తాము గెలిస్తే దేశ వ్యాప్తంగా కులగణన, బిసిల రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. 2011లో యుపిఎ హయాంలో కుల గణన కోసం ప్రణాళికలు తయారు చేయడానికి నిధులు కూడా కేటాయించబడ్డాయి. వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎంలు కులగణనకు మద్దతుగా తీర్మానాలు చేశాయి. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన ప్రకటించారు.బీహార్ రాష్ట్రం జనవరి 2023లో మొట్టమొదట కులగణన చేసి ఫలితాలను ప్రకటించారు. రాష్ట్ర జనాభాలో మూడింట రెండు వంతుల (63%) మంది వెనుకబడిన వర్గాలకు చెందినవారున్నా రని సర్వేలో తేలింది.కులగణన వల్ల సమాజంలో కుల వ్యవస్థ బలోపేతం అవుతుందని, కులాలవారిగా ప్రజలను వర్గీకరించడం అంటే వ్యక్తిగత హక్కులు హరించడమే అని, కులాలను నిర్వహించడం కష్టమని, ఇది సమాజంలో గందరగోళం, వివాదాలకు దారితీసిన దేశానికి భంగం కలిగిస్తుందనే వాదన కూడా ఉంది. కులగణనకు అనుకూలంగా, వ్యతిరేకంగా వాదనలు వున్నప్పటికీ, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడానికి, వనరుల సమాన పంపిణీని నిర్ధారించడానికి వెనుకబడిన కులాల జనాభా సమాచారం అవసరం.సమగ్ర కులాల సమాచారం సామాజిక అసమానతలను పరిష్కరించడంలో, సమానత్వ సమాజాన్ని రూపొందించడంలో ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులాల వివరాలను సేకరించింది. దీనికి చట్టబద్ధత లేకపోవడంతో న్యాయస్థానంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనపై చట్టం చేసి సర్వే ప్రారంభించాలి. కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించింది. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం హర్షణీయం. శాస్త్రీయ పద్ధతిలో కులగణన అధ్యయనం పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన వర్గాలకు, పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# కోడికత్తి శ్రీనుకు ఊరట..బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

అమరావతి,కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాస్‌కు బెయిల్ లభించింది. అతడికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ.25వేల పూచీకత్తుతో రెండు ష్యూరిటీలు సమర్పించాలని.. ప్రతి ఆదివారం ముమ్మిడివరం పీఎస్‌లో హాజరుకావాలని స్పష్టం చేసింది. కేసు గురించి మీడియాతో మాట్లాడవద్దని శ్రీనివాస్‌ను ఆదేశించింది. 2018 అక్టోబర్ 25న విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌పై దాడి కేసులో శ్రీనివాస్‌ను పోలీసుల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. న్యాయస్థానం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాడు. దీనిపై కొద్దిరోజుల క్రితం ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ పక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని.. దీంతో నిందితుడు జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉండటం సరికాదని కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. ఇటీవల తీర్పును రిజర్వు చేసింది. తాజాగా శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఢిల్లీలో కోడికత్తి శ్రీను కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. గురువారం ఢిల్లీ ఏపీ భవన్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు కోడి కత్తి శ్రీను తల్లి, అన్న సుబ్బరాజు, టీడీపీ మైనార్టీ హక్కుల నాయకులు ధర్నా చేపట్టారు. జగన్ కోర్టుకు రావాలని... సాక్ష్యం చెప్పాలి అంటూ నినాదాలు చేశారు. కోడికత్తి కేసులో జగన్ నోరు విప్పాలని శ్రీను కుటుంబసభ్యులు డిమాండ్ చేసారు. ఏపీ లో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు ఆపాలని నినాదాలు చేశారు. ప్రజలకు కోడికత్తి నిందితులు ఎవరు అనేది జగన్ చెప్పాలని శ్రీను కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. కాగా.. కోడికత్తి శ్రీనుకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. కోడికత్తి కేసులో నిందితుడు జనపల్లి శ్రీనివాసరావుకు ఏపీ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాలు మీడియాతో మాట్లాడొద్దని, ర్యాలీలు, సభల్లో పాల్గొనద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తీర్పుపై దళిత, పౌర సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. విషం తెలుసుకున్న తల్లి, అన్న ఆనందం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లకు తమ కుమారుడికి ముక్తి లభించిందని తల్లి ఆనందం వ్యక్తం చేసింది.

# పట్టు పెంచుకుంటున్న షర్మిల

అమరావతి,ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ దూకుడు పెంచారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎపి రాజకీయాల్లో తన ప్రత్యేకతను చాటుకునే లా సమస్యలపై నిలదీస్తున్నారు. అందులో అధికార, విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతున్నారు. గత నెలలో పార్టీ బాధ్యతలు చేపట్టిన ఆమె.. ఒకవైపు పార్టీని పరుగులు పెట్టించడంతోపాటు, మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రత్యేక హోదా సహా పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధుల అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రధానికి లేఖ రాశారు. అనంతరం.. ఢిల్లీలోని ఏపీ భవన్ కేంద్రంగా నిరసన కూడా వ్యక్తం చేశారు. ఇక, ఇప్పుడు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలని కోరుతూ..ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనేత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు లేఖలు సంధించారు. వేర్వేరుగా రాసిన ఈ లేఖల్లో విషయం ఒక్కటే అయినా షర్మిల.. రాష్ట్ర సమస్యలను ప్రస్తావించారు. వీటిపై ఇప్పుడే స్పందిం చాలని.. ఎన్నికల వేళ కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని ఆమె సూచించారు. ఏపీ సీఎం జగన్‌కు, టీడీపీ అధినేత చంద్రబాబుకు రాసిన లేఖల్లో షర్మిల.. పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రత్యేక హోదా సహా విభజన హామీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లుగా చేసిన ద్రోహం అసెంబ్లీ వేదికగా చర్చించి హామీలన్నింటినీ వెంటనే అమలు చేసేందుకు అసెంబ్లీలో ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కుల తీర్మానాన్ని వెంటనే ఆమోదించి కేంద్రానికి, రాష్ట్రపతికి పంపాలని సీఎం జగన్‌కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం గడిచిన పదేళ్లలో అటు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో మొదటి ఐదేళ్లు టీడీపీ, ఇప్పుడు వైసీపీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్నా పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీలు ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం, అత్యంత బాధాకరమని షర్మిల పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటులో భాగంగా ప్రత్యేక హోదా సహా పోలవరానికి జాతీయ హోదా వంటి ముఖ్యమైన హామీలు పొందుపరిచారు. కానీ విభజన అనంతరం కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ ఆ హామీలను పూర్తిగా పక్కనపెట్టేసింది. నాడు బీజేపీతో అప్రకటిత పొత్తులో ఉన్న మీ పార్టీ.. ఐదున్నర కోట్ల ప్రజల ఆశలను, ఆశయాలను తీర్చే హామీలను సాధించుకోవడానికి పోరాటం చేయలేదని తన లేఖలో షర్మిల ప్రస్తావించారు. జరిగిన అన్యాయాన్ని సరిచేస్తామనే వాగ్దానంతో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కానీ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడైనా విభజన సమస్యలపై స్పందించాలని షర్మిల సూచించారు. 2014లో అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బీజేపీతో పొత్తులో ఉండి కూడా ప్రత్యేక హోదా సాధించలేకపోయాం. అటు పోలవరం పునరావాసంతో కలిపి వ్యయం భరిస్తూ కేంద్రం కట్టాలని చట్టంలో ఉన్నా నేటికీ ప్రాజెక్టు నిర్మాణం ముందుకు కదలట్లేదు. అయినా విభజన హామీలపై టీడీపీ నిలదీసే ప్రయత్నం చేయడం లేదు. హోదా కావాలని ఒకసారి, హోదా అవసరం లేదని మరోసారి మాట మారుస్తూ ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆశలపై నీళ్లు చల్లిన మీరు ఇప్పటికైనా కళ్లు తెరవాలని టీడీపీ అధినేత చంద్రబాబుకు సూచించారు. విభజన జరిగి పదేళ్లయినా ఇప్పటికీ ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు నైరాశ్యంలో ఉండి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏంటని అల్లాడిపోతున్నారు. తమ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే విభజన హామీల అమలు కోసం ఎదరు చూస్తున్నారు. ఆనాడు సిరి సంపదలు, సంక్షేమం, అభివృద్ధితో పాటు దేశానికే అన్నపూర్ణగా ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం, నేడు అన్నిరంగాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్న విషయాన్ని మీరు గమనిస్తూనే ఉన్నారు. ప్రత్యేక హోదా అన్నిటికీ సంజీవని అని చెప్పిన మీ పార్టీ.. మళ్లీ మాతో కలిసి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పోరు ఉధృతం చెయ్యాలని మేము కోరుకుంటున్నాం అని షర్మిల తెలిపారు. ప్రజల గొంతుకగా, వారి ఆశలకు దర్పణంగా, నిబద్ధతతో విభజన హామీలపై కలిసి పోరాడదామని కాంగ్రెస్ పార్టీ తరఫున షర్మిల పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ప్రతిపక్షాలన్నీ ఏకమై, రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రంకోసం నిలబడి, కలబడాలని పిలుపునిస్తున్నాము.

# విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ముఖ్యం !

తిరుమల,ధృఢ సంకల్పం, పట్టుదల మనిషిని విజయ తీరాలకు చేరుస్తుంది. అనుకున్న పనిని నెరవేర్చేలా చేస్తుంది. విజయవంతమైన జీవితానికి అవసరమైనదంతా మనిషి మనసులో కలిగే కుతూహలం మీదనే ఆధారపడి ఉంటుంది. కుతూహలం వల్లనే ప్రశ్నించే మంచి లక్షణం విద్యార్థిలో కనిపిస్తుంది. దానివల్లనే జ్ఞాన తేజస్సు ఆవిర్భవిస్తుంది. మనం ఎదుర్కొనే ప్రతి సమస్య వెనకా ఓ అవకాశం దాగి ఉంటుంది. అది తెలుసు కోవాలన్న కుతూహలం ఉంటే చాలు. ఉన్నదాంతో సంతృప్తి చెందడం మంచిదే కాని– జ్ఞానప్రాప్తి విషయంలో మాత్రం తపన ఎంతైనా అవసరం. ఇష్టంగా చేసే పనికి సమయం లేకపోవడమంటూ ఉండదు. కావలసింది దృఢసంకల్పం. ఏకాగ్రత, ఆలోచనల వల్ల ఆ నైపుణ్యం సిద్ధిస్తుంది. ఒకదారి మూసుకు పోయినప్పుడు జీవితంలో మరోదారి తెరచుకొంటుంది. ఉత్సుకతతో దాన్ని గుర్తించగలగడమే విజయ సూచకం. విజయసాధనకు మూలమైన ఆత్మ విశ్వాసం, కృషి కుతూహలం వల్లనే లభ్యమవుతాయి. ఈ ప్రవృత్తి ప్రతి మనిషికీ అవసరం. అందుకే స్వశక్తిని విడిచి పరాధీనులమై దీనంగా జీవించడం అవమానకరం. మనిషి ఎప్పుడూ ధైర్యంగా నిశ్చయ భావంతో అడుగులు ముందుకు వేసి బతకాలని కోరుకుంటాడు. ఆత్మవిశ్వాసం, స్థిరత్వం– విజయాలకు, సంతోషకరమైన జీవితాలకు మార్గాలు. ఎవరో వచ్చి మన కష్టాలను తీరుస్తారని ఆశించడమంత అజ్ఞానం మరొకటి లేదు. తన శక్తియుక్తులపై మనిషికి నమ్మకం ఉండాలి. మనలోని ప్రాజ్ఞత, వనరులు, సాధన సామగ్రిని కూడగట్టుకొని పరులపై ఆధారపడకుండా అందుకొన్న విజయాలు ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. అప్పుడు మనకు మనమే యజమానులం. అలాంటి వ్యక్తిత్వం కలిగినవారు నిశ్శబ్దంగా నిస్సందేహంగా నిబ్బరంగా కలత చెందకుండా లక్ష్యాలను సాధిస్తారు. ఎలాంటి సవాళ్లనైనా ఎవరిపై ఆధారపడక ఎదుర్కొనేవాడే ధీరుడని శ్రీకృష్ణ పరమాత్మ బోధించాడు. మనలోని స్థిరసంకల్పమే నిజమైన బలం. ఆ శక్తిని ఆధారం చేసుకొని వనరులను సమకూర్చుకొని సాధించిన కార్యాలు సంతృప్తితో పాటు ఆత్మ బలాన్నిస్తాయి.

# పోలవరం పడకేసినట్లే

విశాఖపట్టణం, ఎన్నికలకు మరో నెల మాత్రమే గడువు ఉంది. ఇప్పటికే రాజధాని రగడ అలాగే ఉండిపోయింది. పోలవరం పూర్తి కాలేదు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. అలాగే రాజధాని లేకుండా కాలం గడిపేశారు. దీనికితోడు విశాఖ ఉక్కు వ్యవహారంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మౌనం వహిస్తోంది. కేంద్రాన్ని నిలదీసే చర్యలకు పూనుకోవడం లేదు. అధికార, విపక్షాలు ఉమ్మడిగా కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నాయి. అందరిదీ అధికార యావ కావడంతో కేంద్రం విషయంలో గట్టిగా పోరాడ లేకపోతున్నారు. ఈ విషయంలో కార్మికులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ప్రజా సంఘాలు, లెఫ్ట్ పార్టీలు మాత్రమే వారికి మద్దతుగా పోరాడుతున్నాయి. కేంద్రం తీరును ఎండగట్టడం లో సిఎం జగన్ ఎందుకనో భయపడుతున్నారు. . విశాఖ ఉక్కుపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సిఎం జగన్ ప్రధాని మోడీకి లేఖ రాసి చేతలు దులుపుకున్నారు. కేంద్రాన్ని ఇలదీసేంత బలం లేదని ఒప్పు కున్నారు. కేంద్రంలో మైనార్టీ ప్రభుత్వం ఉంటే తప్ప మనం నిలదీయలేమని రోక్షంగా అంగీకరించారు. అధికారంలో ఉన్నందున కేంద్రాన్ని నిలువరించే బాధ్యత నుంచి ఆ పార్టీ కూడా తప్పుకోజాలదు. నిజానికి దివంగత రాజశేఖర్ రెడ్డి లాంటివారు ఉండివుంటే ఇలా జరిగేదా అన్న ప్రశ్న వస్తోంది. ప్రధాని మోడీయే కాదు..సోనియాను కూడా ఎదరించే సత్తా ఉన్న నేత దివంతగ వైఎస్ మాత్రమే. ఆయన తనయుడిగా జగగన్ ఆ సత్తా చాటలేకపోతున్నారు. కార్యనిర్వాహక రాజధాని పేరిట విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ పునాదులను మరింత పటిష్ఠం చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విశాఖ స్టీల్ సవాల్ కానుంది. విశాఖకు రాజధానిని తరలిస్తున్నట్లు చెబుతున్న సిఎం జగన్ విశాఖకు మకుటాయమానంగా ఉన్న విశాక ఉక్కు విషయంలో నిర్లిప్త ధోరణిలో ఉన్నారు. అయినా విశాఖకు రాజధాని తరలించలేక పోయారు. ఇప్పటికైనా వివిధ అంశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్రంపై ఒత్తిడి పెంచితేనే జగన్‌పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. కేంద్ర నిర్ణయాన్ని ప్రతిఘటిస్తారా? లేక రాజీ పడిపోతారా? అన్నది తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.. ప్రత్యేక హోదాను అటకెక్కించినట్టుగా విశాఖ ఉక్కు విషయంలో కూడా మౌనంగా ఉండిపోతే జగన్‌కు నష్టమే తప్ప లాభం లేదని గుర్తించాలి. ముఖ్యమంత్రి జగన్ బాటలోనే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కూడా కేంద్ర పెద్దలకు భయపడి విశాఖ ఉక్కు విషయంలో మెతక వైఖరి అవలంబిస్తే టిడిపికి కూడా పుట్టగతులు ఉండవు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల పక్షాన ముందుండి పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా తెలుగుదేశంపై అధికంగా ఉంది. విశాఖ ఉక్కును కాపాడుకోవడానికైనా రాజకీయ పార్టీలు విభేదాలు పక్కనపెట్టి ఉమ్మడి పోరాటాలకు సిద్ధం కావాలి. రాజధాని కూడా లేకుండా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని కోసం రైతులు తమ భూములను త్యాగం చేస్తే, ఇప్పుడు వారిని ఎగతాళి చేస్తున్నారు. రాజధాని అమరావతి అంటే 29 గ్రామాల ప్రజల సమస్యగానే చూస్తున్నారు. అలాగే అదేదో చంద్రబాబు భూ సమస్యగా చూస్తున్నారు. దీంతోపాటు కేంద్రంతో ఢీకొనలేని స్థితిలో సిఎం జగన్ ఉన్నారు. రాజధాని ఉన్నా లేకపోయినా ఒక్కటే అన్న ధోరణి కనిపిస్తోంది. దీంతో అమరావతి అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారింది. భూములిచ్చిన రైతులు చేస్తున్న పోరాటం అధికార పార్టీని కదిలించలేక పోతోంది. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా రాజధాని వ్యవహారం తమది కాదన్నట్లుగా ఉ దాసీనంగా ఉంటున్నారు. అమరావతి తర్వాత పోలవరం ప్రాజెక్టు కూడా ఈ జాబితాలో చేరిపోయింది. పూర్తిస్థాయిలో రిజర్వాయర్ నిర్మించడానికి అవసరమైన నిధులు ఇవ్వడానికి కేంద్రం ససేమిరా అంటున్నా, రాష్ట్ర ప్రభుత్వం కూడా నోరెత్తలేక పోతోంది. మొన్నటి బడ్జెట్‌లో సవరించిన అంచనాలపై మాటమాత్రంగా అయినా ప్రస్తావించలేదు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం అని చెప్పు కోవడమే తప్ప నేతలు అలా భావిస్తున్నట్టుగా లేదు. అమరావతికి, పోలవరానికి పట్టిన గతి తెలిసి కూడా ప్రజల్లో కనీసం చైతన్యం లేకపోవడాన్ని గమనించిన కేంద్రం ఇప్పుడు విభజన హామీలపై పెద్దగా స్పందించడం లేదు. బీజేపీ నాయకులకు కూడా ప్రధాన సమస్యలపై కేంద్రంతో పోరాడే ధైర్యం చాలడం లేదు. త్యాగాల పునాదుల మీద నిర్మించిన విశాఖ ఉక్కును అమ్మేస్తామని చెబుతున్నా బిజెపి నేతలు నోరు మెదపడం లేదు. కేందప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విశాఖ ఉక్కు ఉద్యోగులు, వివిధ కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్నా పట్టించుకోవడం లేదు. జనసేన సహకారంతో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబు సవాలు విసురుతున్న తరుణంలో ఈ మూడు ప్రధాన సమస్యలపై ఎలాంటి వైఖరి తీసుకోబోతున్నారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్య ఉంది.

### వీధికుక్కల దాడిలో బాలుడికి గాయాలు

యాదాద్రి భువనగిరి, జిల్లాలో వీధి కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామం లో చిన్నారి ప్రణయ్‌పై వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో ప్రణయ్ అనే బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు బాలుడిని వెంటనే స్థానికంగా ఉన్న దవాఖానకు

# వేతనాలివ్వండి మహాప్రభో!..

# రెండు నెలలుగా జీతాల్లేక ఆకలితో అలమటిస్తున్న ఆశావర్కర్లు



హైదరాబాద్ : రెండు నెలలుగా వేతనాలు అందక ఆశావర్కర్లు అల్లాడిపోతున్నారు. జీతాల రూపంలో వీరికిచ్చే చిన్నపాటి మొత్తాన్ని కూడా బడ్జెట్‌తో ముడిపెట్టి రెండు నెలలుగా తిప్పించుకుంటున్నారు. కేసీఆర్ హయాంలో ప్రతినెలా రెండో తేదీనే వేతనాలు అందుకునే ఆశావర్కర్లు ఇప్పుడు వేతనాల కోసం రెడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొన్నది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 28 వేల ఆశావర్కర్లు సేవలు అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా వీరు నియమితులైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అన్ని పనులకు వీరినే పురమాయిస్తున్నది. ఇంతా చేస్తే వీరికి ఇచ్చేది నెలకు రూ. 9,700 వేతనం మాత్రమే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక ఇప్పటి వరకు అంటే డిసెంబర్, జనవరి వేతనాలు వీరికి ఇప్పటి వరకు అందలేదు. వేతానాలివ్వండి మహాప్రభో అని సంబంధితశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కమిషనర్, డైరెక్టర్‌కు వినతిపత్రాలు కూడా అందించినా వారి నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. మూడు రోజుల క్రితం నగరంలోని 1800 మంది ఆశా వర్కర్లు హైదరాబాద్ డీహెచ్ఎంవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం సమర్పించారు. పలుచోట్ల సంబంధిత పీహెచ్‌సీ వైద్యులకు సమ్మె నోటీసు ఇస్తున్నారు. ఈ క్రమంలో శు క్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నా చేపడుతున్నట్టు ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షురాలు జయలక్ష్మి తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఆమె హెచ్చరించారు.

### జయజయహే గీతం కెసిఆర్ ప్రోత్సాహమే

కరీంనగర్, జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం విషయంలో జరుగుతున్న వివాదంపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పందించారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికలకు ముందు పొలిటికల్ మైలేజ్ కోసం వాడుకుంటోందని ఆరోపించారు. అసలు జయ జయహే తెలంగాణ పాటకు కర్త కర్మ క్రియ? బీఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. 2003 –2004 లో అందెశ్రీ ఈ పాటను రాసారని, కేసీఆర్ ప్రోత్సాహంతో ఆ పాటను రికార్డ్ చేశామన్నారు రసమయి. అయితే అందెశ్రీ రాసిన ఒరిజినల్ పాటలో 12 చరణాలు ఉండటంతో వాటిని 4 చరణాలకు తగ్గించాలనే ప్రతిపాదనకు అందెశ్రీ ససేమిరా ఒప్పుకోలేద న్నారు. తన పాటను యథాతథంగా 12 చరణాలతో వాడాలని చెప్పడంతోనే ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా వాడలేకపోయాం తప్ప, వేరు దురుద్దేశం మాజీ సీఎం కేసీఆర్‌కు లేదన్నారు రసమయి బాలకిషన్. జయ జయహే తెలంగాణ అనే పాటని రాష్ట్ర గీతంగా అప్పుడు ప్రకటించాలని కేసీఆర్ అనుకున్నా? కేవలం

# గ్రామాలను పట్టించుకోని నిర్మల బడ్జెట్

న్యూఢిల్లీ,బడ్జెట్ రూపకల్పన అనేది ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపేదిగా ఉండాలి. అప్పుడే బడ్జెట్ ప్రయోజనం నెరవేరుతుంది. అధికార మార్పిడి దగ్గర నుండి పాలక ప్రభుత్వాలు బడ్జెట్ ప్రవేశపెడుతూనే ఉ న్నా ప్రజల ఏ మౌలిక సమస్యా పరిష్కారం కాలేదు. పాలక ప్రభుత్వాల వర్గ స్వభావాన్ని బట్టి బడ్జెట్ ప్రజానుకూలమా లేక వ్యతిరేకమా అన్నది వెల్లడవుతుంది. దీన్ని అర్థం చేసుకుంటేనే నేటి బడ్జెట్ స్వభావం అర్థమవుతుంది. భారత పాలక పార్టీలు, ప్రభుత్వాలు దేశ ప్రజల ప్రయోజనాలను ఆ విధంగా ఎప్పుడూ బడ్జెట్‌ను రూపొందించలేదు. బడా భూస్వాముల, బడా పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. అధికార మార్పిడే ఇందుకు దోహదపడింది. నేటి తాత్కాలిక బడ్జెట్ కూడా ఆ కోవకు చెందిందే. ఎన్నికలకు కొద్ది నెలల ముందు ప్రవేశపెట్టేదే తాత్కాలిక బడ్జెట్. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 1–2–24న అలాంటి తాత్కాలిక బడ్జెట్‌నే ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ మొత్తం రూ. 47.66 లక్షల కోట్లు. వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయం 30.80 లక్షల కోట్లు. లోటు రూ. 16 కోట్లకు పైగా ఉంది.ఇది కాకుండా కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ ప్రకారం 2023 నవంబర్ నాటికి 9.06 మిలియన్ కోట్ల ఆర్థిక లోటు ఉంది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే రిపోర్టు ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంవత్సరం మోడీ ప్రభుత్వం ఎందుకనో అలా ప్రవేశపెట్టలేదు. బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేసినట్లు నిర్మలా సీతారామన్ చెప్పడం జరిగింది. అందుకు ఆ శాఖకు తాత్కాలిక బడ్జెట్‌లో రూ. 1.79 లక్షల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. 2023 –24 బడ్జెట్‌లో కేటాయింపు రూ. 1.57 లక్షల కోట్లు. ఈ మొత్తంలో గ్రామీణ పథకం గృహ నిర్మాణం, గ్రామీణ ఉపాధి హామీ, నీరు, గిరిజన సంక్షేమం, ప్రధాని ఫసల్ బీమా మొదలగు వాటికి కేటాయింపులు జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలైనా కోట్లాది మంది పేదలకు గృహ వసతిని పాలకులు కల్పించలేకపోయారు. రోడ్ల పక్కన, మురుగు కాల్వల పక్కన, గుడారాల్లో సంసారం సాగిస్తున్నారు. గాలి వానలకు గుడారాలు ఎగిరిపోయి తల దాచుకోవడమే సాధ్యం గాని పరిస్థితుల్లో పేదలు వున్నారు. దేశంలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే కోటి 77 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. 18.78 మిలియన్ల కొరత వుంది. ప్రపంచంలో గృహవసతి కల్పించడంలో ఇప్పటికీ భారత దేశం బాగా వెనుకబడి వుంది. 90 మిలియన్లకు పైగా ప్రజలు ఒక డాలర్ కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అలాంటి పేదలు సొంత గృహం ఎలా ఏర్పాటు చేసుకోగలరు. 2015లో మోడీ ప్రభుత్వం 30 మిలియన్ల ఇళ్ల నిర్మాణం కోసం ప్రకటించి, దానికి ప్రధాని ఆవాస్ పేరు పెట్టి ప్రపంచంలోనే పెద్ద గృహ పథకంగా ప్రచారం చేశారు. చరణలో పూర్తి పథకం సాధ్యం కాలేదు. పేదలకు ఇళ్లు లభించలేదు. పథకం ప్రారంభ మైన దగ్గర నుండి గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇళ్ల సంఖ్య 7 మిలియన్లుగా ఉంది. అదే బలవంతంగా దేశంలో 1,77,700 ఇళ్ళు కూల్చివేశారు. దేశంలో ఇప్పటి వరకు నిర్మించిన ఇళ్ళు 2 కోట్ల 11 లక్షలు. ఇవి ప్రభుత్వ లెక్కలే. మోడీ ప్రభుత్వం గతంలో ప్రకటించిన మూడు కోట్ల ఇళ్లకు అదనంగా మరో రెండు కోట్ల ఇళ్లు నిర్మాణం బడ్జెట్ ప్రవేశ పెడుతూ ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఇందు కోసం తాత్కాలిక బడ్జెట్‌లో రూ. 80,671 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ. 79,590 కోట్లుగా వుంది. 771 కోట్లు ఎక్కువ. బడ్జెట్ అంకెలు వల్ల ప్రయోజనం ఏమీ ఉండదు. ప్రభుత్వాలకు ప్రజల అవసరాలను తీర్చడంలో చిత్తశుద్ధి ఉండాలి. కేటాయించిన మేరకైనా ఖర్చు చేసే ఆలోచన ఉండాలి. ఈ రెండు నేటి పాలకులకు, ప్రభుత్వాలకు లేదు. అందుకే పేదలు నేటికీ గృహ వసతిలేక అవస్థలు పడుతున్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం

ఈ పథకం 2– ఫిబ్రవరి 2013లో యుపిఎ ప్రభుత్వ అట్టహాసంగా ప్రారంభించబడింది. ఈ పథకం ద్వారా గ్రామీణ పేదల ప్రతి కుటుంబానికీ వంద రోజులు పని కల్పించడం ఈ పథకం ఉద్దేశం. నమోదు చేసుకున్న ప్రతి కుటుంబానికీ పని కల్పిస్తామని పాలకులు చెబుతున్నా ఆచరణలో నీటి బుడగలుగా తేలింది. ఇప్పటికీ 30% మించి కుటుంబ పని కల్పించలేదు. పని దినాలు తగ్గిపోతూ వస్తున్నాయి. 2022లో జనవరి నుండి డిసెంబర్ 15 వరకు పథకం అమలు వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం పని దినాలు 289.24 కోట్లు కాగా, జనవరిలో ఉపాధి పొందిన వారు 1.99 కోట్లు. ఫిబ్రవరిలో 2.01 కోట్ల మందికి, డిసెంబర్‌లో 5.8 కోట్ల మందికి మాత్రమే పని లభించింది. పెరిగిన ఉపాధి చాలా తక్కువ. 2023 ఆర్థిక సంవత్సరంలో 6 కోట్ల 49 లక్షల కుటుంబాలు పని కోరగా, 5 కోట్ల 7 లక్షల కుటుంబాలకు పని లభించినట్లు తాజా ఆర్థిక సర్వే నివేదిక. 2020–21లో 4.47 కోట్ల కుటుంబాల నుంచి 2021 22లో 4.02 కోట్ల కుటుంబాలకు పని కల్పన తగ్గింది. ఈ పనిలో శ్రమ ఎక్కువ జరుగుతోంది. ప్రారంభంలో నిర్దేశించిన పని పూర్తి చేసిన కూలి వానికి 145 రూపాయలు. పూర్తి చేయలేని వారికి ఆ మేరకు కూలి తగ్గుతుంది. ఆ కాలంలో వ్యవసాయ పనులకు రూ. 250 పైగా కూలి లభించింది. ప్రస్తుతం



రూ. 257 కూలిగా ఉపాధి హామీ పథకం ఉంది. బయట పనులకు రూ. 400 పైగా ఇస్తున్నారు. దీన్ని గమనిస్తే కూలీలు ఎంత దోపిడీకి చూస్తున్నారో అర్థమవుతుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలంటే బడ్జెట్‌లో రూ. లక్ష 80 వేల కోట్లు అవసరం. ఇంత వరకూ ఏ బడ్జెట్‌లో అంత మొత్తం కేటాయింపులు జరగలేదు.

తాగు నీటి సమస్య

దేశం ఎంతో అభివృద్ధి చెంది చంద్ర మండలానికి రాకెట్లు పంపుతున్నామని డబ్బా కొట్టుకుంటున్న మోడీ ప్రభుత్వం దేశంలో వున్న తాగు నీటి సమస్యను పరిష్కరించలేకపోయింది. 2018 లెక్కల ప్రకారం దేశంలో 75% గృహాలకు తాగునీరు అందడం లేదు. 84% గృహాలకు పైపుల ద్వారా సరఫరా లేదు. దేశంలో ఉన్న నీరు 74% కలుషితమైందే. ప్రపంచ నీటి నాణ్యత జాబితాలో ఉన్న 122 దేశాల్లో భారత దేశం 120వ స్థానంలో వుంది. కలుషిత నీటి వల్ల ప్రతి సంవత్సరం 2 లక్షల మంది చనిపోతున్నారు. గత 30 సంవత్సరాల్లో నీటి స్థాయి 13% తగ్గిపోయిందని 2017–18 సంవత్సర ఆర్థిక సర్వే. ఇప్పటికీ 15 కోట్ల మంది ప్రజలకు కనీసం తాగు నీరు కూడా లభించడం లేదు. దేశంలో అనేక జీవ నదులు, వాగులు, వంకలు, భూగర్భ జలాలు ఉన్నా ప్రజలకు మాత్రం తాగు నీరు దొరకడం లేదు. 75 సంవత్సరాల స్వతంత్ర భారత్ సాధించిన గొప్ప ప్రగతి ఇది. గిరిజన ప్రాంతాలు, వెనుకబడి తాగు నీరు లభించక కలుషితమైన నీరు తాగుతూ రోగాల పాలవుతున్నాయి. ఇందుకు కారణం పాలక ప్రభుత్వాలే. దేశంలో వున్న జల వనరులను వినియోగిస్తే తాగు నీటికి, సాగు నీటికి కొరత ఉండేది కాదు. తాగు నీరు అందించడంలో గత ప్రభుత్వాలు, నేటి మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విఫలమైంది. దేశ వనరులను ప్రజల తాగు నీటికి ఉపయోగించకుండా బహుళ జాతి సంస్థల నీటి వ్యాపారానికి అప్పగిస్తున్నది. ప్రతి బడ్జెట్‌లో తాగు నీటి కోసం నిధులు కేటాయిస్తున్నా సమస్య మాత్రం లేదు. 2023–24 బడ్జెట్‌లో జలశక్తి మంత్రిత్వ శాఖకు రూ. 96,549 కోట్లు కేటాయించిన మోడీ ప్రభుత్వం, 2024– 25 తాత్కాలిక బడ్జెట్‌లో రూ. 98,418 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్ కన్నా ఎక్కువ కేటాయించినట్లు గొప్పలు పోతున్నాయి. దశాబ్దాలు గడుస్తున్నా గిరిజన ప్రాంతాలు, ప్రజల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా వుంది. గిరిజనుల అభివృద్ధికి సబ్ ప్లాన్ లాంటి చట్టాలు చేసినా వారికి ఒరిగింది ఏమీ లేదు. గిరిజన ప్రాంతాల విద్య, వైద్య సౌకర్యాలు వారికి గగనమైపోతున్నాయి. రహదారి అనేక అవకాశాలు లేక ప్రమాద పరిస్థితుల్లో ఉన్న వారిని డోలీల్లో మోసుకొని ఆస్పత్రులకు తీసుకెళ్లాల్సిన పరిస్థితుల్లో మార్గమధ్యంలోనే మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆసుపత్రుల్లో డాక్టర్లు ఉండరు. డాక్టర్లు ఉన్నా మందులు ఉండవు. పాఠశాలల్లో టీచర్లు ఉండరు. మంచి నీటి సౌకర్యం లేక కలుషితమైన నీరు తాగి రోగాలకు బలి అవుతున్నారు. వారికి లభించే ఆదాయంతో దారుణమైన పరిస్థితుల మధ్య జీవిస్తున్నారు. అసలు పంటల బీమా పథకం పెట్టిందే దేశ, విదేశీ బీమా కంపెనీల కోసం తప్ప రైతులకోసం కాదు. రైతుల ప్రీమియం లో కొంత కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించడం కూడా బీమా కంపెనీల ప్రయోజనం కోసమే. పంటల బీమా నిబంధనలే రైతాంగానికి వ్యతిరేకంగా వున్నాయి. ఎప్పుడూ పూర్తిగా బీమా కంపెనీలు రైతులకు చెల్లించాల్సిన పరిహారం చెల్లించలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాము చెల్లించాల్సిన వాటాలను ఒకరు విడుదల చేస్తే మరొకరు విడుదల చేయడాన్ని భర్తీ చేయడం రైతులకు సమస్యగా మారింది. బడ్జెట్‌లో ఫసల్ బీమాకి నిధులు పెంచడం రైతుల కోసం కాక బీమా కంపెనీల కోసం అన్నది గ్రహించాలి. తాను పనిచేస్తున్న బడా పెట్టుబడిదారులకు, బహుళ జాతి సంస్థలకు అనుకూలంగా మాత్రమే మోడీ ప్రభుత్వ బడ్జెట్ ఉంది. గ్రామీణాభివృద్ధికి వ్యవసాయానికి అవినాభావ సంబంధం వుంది. గ్రామీణ పేదల ఆర్థిక స్తోమత పెరిగినప్పుడే గ్రామీణాభివృద్ధి పెరుగుతుంది. పేదల ఆర్థిక పరిస్థితికి భూమికి విడదీయలేని సంబంధం ఉంది. దేశంలో సేద్య భూమి కొద్ది మంది వద్ద కేంద్రీకరించి వుంది. దాన్ని బద్దలుకొట్టి పేదలకు భూ పంపిణీ జరిగినప్పుడే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుంది.

# హైదరాబాద్‌లో ఎన్ఐఏ సోదాలు

హైదరాబాద్,హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజాము నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేపట్టారు. హిమాయత్ నగర్ లోని వరవరరావు అల్లుడు, సీనియర్ జర్నలిస్ట్ 'వీక్షణం' పత్రిక ఎడిటర్‌గా ఉన్న ఎన్.వేణుగోపాల్ పాటు ఎల్బీనగర్ లోని రవిశర్మ, అనురాధ దంపతుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. వేణు ఇంట్లో దాదాపు 5 గంటల పాటు తనిఖీలు చేశారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రవిశర్మ సెల్ ఫోన్, పాత పుస్తకాలు, పాత కరపత్రాలు సీజ్ చేశారు. ఈ నెల 10న విచారణకు రావాలని ఆదేశించారు. కాగా, ఇటీవల మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు దీపక్‌ను కూకట్‌పలల్లిలో పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద దొరికిన సమాచారం ఆధారంగా వేణు నివాసంలో సోదాలు చేసినట్లు సమాచారం. గతంలోనూ వీరి ఇళ్లల్లో ఎన్ఐఏ అధికారులు దాడులు నిర్వహించారు. పత్రికా ప్రకటన ద్వారా పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. మరోవైపు, గురువారం ఉదయం 5 గంటలకు ఎన్ఐఏ అధికారులు తమ ఇంటికి వచ్చారని జర్నలిస్ట్ వేణు తెలిపారు. సెర్చ్ వారెంట్‌తో వచ్చామని వారు చెప్పినట్లు వివరించారు. 2013లో నయీమ్ బెదిరింపుల లేఖ పుస్తకాలు రాశానని.. ఆ పుస్తకాలను తీసుకెళ్లారని చెప్పారు. తన మొబైల్ సీజ్ చేశారని అన్నారు. ఎన్ఐఏ గతంలో అరెస్ట్ చేసిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు దీప్ కు, తనకు సంబంధం ఉందని కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసుపై గత ప్రభుత్వంలోని సీఎంకు లేఖ రాశానని పేర్కొన్నారు. తాను రాసిన ఉత్తరం పత్రికల్లో ప్రచారం అయ్యిందని వెల్లడించారు. దేశంలో ఎన్ఐఏ ఉపా చట్టం ద్వారా పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరామని, జనవరి 3న తనపై పెట్టిన కేసును ఎన్ఐఏ టేకప్ చేసుకుందని వివరించారు. ఈ కేసులో తన పేరును ఏ – 22గా చేర్చారని.. తాను ఓ మాస పత్రికను నడుపుతున్నానని చెప్పారు. తాను 'విరసం'లో ప్రస్తుతం లేనని స్పష్టం చేశారు.

# వడ్డీరేట్లు యథాతథం...

ముంబై,ఫిబ్రవరి8: కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచింది. అంతా ఊహించినట్లుగానే రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. మంగళవారం ప్రారంభమైన ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం వెల్లడించారు. భారత వృద్ధిరేటు చాలా మంది విశ్లేషకుల అంచనాలను మించి నమోదవుతోందని దాస్ తెలిపారు. దేశీయం2గా ఆర్థిక కార్యకలాపాలు బలంగా ఉన్నాయన్నారు. ఆహార ధరల్లో అనిశ్చితి ప్రధాన ద్రవ్యోల్బణం పై ప్రభావం చూపుతోందని వివరించారు. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని లక్షిత పరిధి అయిన నాలుగు శాతం లోపునకు తీసుకువచ్చే విషయంలో ఎలాంటి మార్పులేదన్నారు. 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి స్థిరంగా ఉంటుందని అంచనా వేశారు. వరుసగా 6వ సారి కీలకమైన రెపో రేటుని యథాతథంగా 6.50 శాతంగా కొనసాగిం చనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో 'మోనిటరీ పాలసీ కమిటీ' నిర్ణయం తీసుకుంది. దీంతో గతేడాది ఏడాది ఏప్రిల్ నుంచి ఇదే రేటుని ఆర్బీఐ కొనసాగిస్తోంది. వృద్ధికి ఊతమివ్వడం, ద్రవ్యోల్బణం ఆర్బీఐ పరిధి దాటకుండా చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ చెప్పారు. రెపోరేటు విషయంలో సర్దుబాటు వైఖరిని పాటించాలని ఆరుగురు ఎంపీసీ సభ్యుల్లో ఐదుగురు అభిప్రాయ పడ్డారని చెప్పారు. ధరల పెరుగుదలను నిరంతరం పరిశీలించనున్నట్టు శక్తికాంత్ దాస్ చెప్పారు. కాగా 2024–25 మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించిన తర్వాత ఆర్బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక విధాన సమావేశం ఇదే కావడం గమనార్హం. డిసెంబరులో వినియోగదారుల ధరల సూచీ ద్రవ్యోల్బణం లేదా రిటైల్ ద్రవ్యోల్బణం 4 నెలల గరిష్ఠ స్థాయి 5.69 శాతంగా నమోదయ్యింది. పప్పులు, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలతో సహా వివిధ ఆహార పదార్థాల ధరలు పెరుగుదల ఇందుకు ప్రధాన కారణమయ్యింది.బ్యాంక్ నుంచి గృహరుణం సహా వివిధ రకాల లోన్‌లు తీసుకుని నెలనెలా ఇఎంఐ కడుతున్న రుణగ్రస్తులకు, కొత్తగా లోన్‌లు తీసుకోవాలని భావిస్తున్న వారి ఆశలపై ఆర్‌బీఐ నీళ్లు చల్లింది. గరిష్ట స్థాయిలో ఉన్న వడ్డీ రేట్లు దిగి వస్తాయోమే, ఇఎంఐ మొత్తం తగ్గుతుందేమోనని ఆశగా ఎదురు చూసిన ప్రజానీకానికి ఈసారి కూడా నిరాశ తప్పలేదు. అంతర్జాతీయంగా చూస్తే, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు కూడా వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయకుండా, పాత రేట్లనే కొనసాగిస్తున్నాయి. అమెరికా సెంట్రల్ బ్యాంక్ యూఎస్ ఫెడ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వంటి కీలక బ్యాంక్‌లు కీలక రేట్ల మీద 'స్టేటస్ కో' కొనసాగిస్తు న్నాయి. ఆ ప్రభావం ఆర్‌బీఐ మీద కనిపించింది. ఈ నెల 6న ప్రారంభమైన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్, ఈ రోజు ముగిసింది. పారిశ్రామిక రంగానికి సంబంధించి గ్రామిణ డిమాండ్‌లో మెరుగుపడుతోందని, పట్టణాల్లో బలంగా ఉందని దాస్ చెప్పారు. తయారీ రంగంలో మంచి గణాంకాలు కనిపిస్తున్నాయని వివరించారు. దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగున్నాయని, వృద్ధి రేటు అంచనాలను మించి నమోదవుతోందని శక్తికాంత దాస్ చెప్పారు. ఇదే ఒరవడి 2024–25 ఆర్థిక సంవత్సరం లోనూ కొనసాగుతుందని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024–25లో వృద్ధిరేటు 7 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ గవర్నర్ అంచనా వేశారు. ద్రవ్యోల్బణం గురించి కూడా ఆర్‌బీఐ గవర్నర్ మాట్లాడారు. దేశంలో ఆహార పదార్థాల ధరల్లో తీవ్రమైన మార్పులు ఉన్నాయని చెప్పిన దాస్, ధరల్లో ఒడుదొడుకులు కోర్ ఇన్‌ఫ్లేషన్ మీద ప్రభావం చూపుతున్నా యని వివరించారు. దేశంలో చిల్లర ద్రవ్యోల్బణాన్ని 4 శాతం లోపునకు తీసుకురా వాలన్న లక్ష్యానికి ఆర్‌బీఐ కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. దీనిని ఈ ఏడాది మరింత తగ్గించడంపై దృష్టి సారిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023–24లో, రిటైల్ ద్రవ్యోల్బణం రేటును 5.4 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి ఇది 4.5 శాతానికి తగ్గుతుం దని కేంద్ర బ్యాంక్ లెక్కగట్టింది. దేశంలో జరుగుతున్న మొత్తం చెల్లింపుల్లో డిజిటల్ చెల్లింపుల వాటా క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పెంచడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు దాస్ చెప్పారు. రిటైల్ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆఫ్‌లైన్‌లోనూ పని చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆహార ధరలపై ఒత్తిళ్లను ద్రవ్య పరపతి విధాన కమిటీ ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తుందిని చెప్పారు. దేశ ఆర్థిక కార్యకలాపాల్లోని జోరు 2024–25 ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతుంది. పట్టణాల్లో వినిమయం బలంగా ఉంది. గ్రామిణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకుంటోంది. 2024–25కు జీడీపీ వృద్ధిరేటు 7 శాతంగా అంచనా. భారత విదేశీ మారక నిల్వలు 622.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇకపై అన్ని రిటైల్, ఎంఎస్ఎంఈ రుణాలకు 'కీ ఫ్యాక్ట్ స్టేట్‌మెంట్' తప్పనిసరి. దీన్ని అమలు చేసేందుకు బ్యాంకులకు కొంత గడువు ఇవ్వనున్నారు.

# అడవుల రక్షణకు కఠిన చర్యలు..



భద్రాద్రికొత్తగూడెం,జిల్లాలో అటవీ భూములను ఆక్రమించే వారిని, అటవీ జంతువులను వేటాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. అటవీ అధికారులు ఇందుకోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. ఓవైపు అడవుల రక్షణ మరోవైపు హరితహారంలో మొక్కలు నాటడం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నారు. ఇప్పటికే అడవులకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయగా సత్ఫలితాలు ఇస్తున్నాయి. అటవీ సంపదను దోచుకునే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోబోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో అటవీ సంపదను దోచుకునే వారిపై ఇకనుంచి సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.అటవీ భూముల ఆక్రమణ దారులపై చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ, అటవీ శాఖ సమన్వయంతో పనిచేసే విధంగా ప్రణాళికను రూపొంది స్తున్నారు. ఇందు కోసం పోలీస్, అటవీశాఖలు సంయుక్తంతో పనిచేసి అటవీ సంపదను కాపాడాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశారు. అటవీ, పోలీస్ శాఖలు సమ న్వయంతో జిల్లాలో అటవీ సంపదను కాపాడుకోవాలని అటవీ అధికారులు అన్నారు. అటవీ సంపద ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒక్కటైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంపద అక్రమార్కుల పాలు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ సంపదను కాపాడుకునేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 20 చెక్‌పోస్టులతో పాటు అదనంగా ఆరు చెక్‌పోస్టుల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. కలప అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అడవుల రక్షణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో భారీగా మొక్కలను నాటడమే లక్ష్యంగా నిర్ణయించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టారు. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీ ఉంటే మొక్కలను సులువుగా ఆయా గ్రామాల్లో మొక్కలు నాటడంతో పాటు ప్రజలను అత్యధికంగా భాగస్వాములను చేయనున్నారు.నర్సరీలోనే ఆ పంచాయతీల్లో, మండలాల్లో మొక్కలు నాటేలా అధికారులు ప్రణాళికా రూపకల్పన చేశారు. ఇతర మండలాల నుంచి మొక్కలను తీసుకువచ్చి మొక్కలు నాటేలా కాకుండా ప్రతి గ్రామ పంచాయతీ ఖచ్చితంగా ఒక నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలను పెంచే బాధ్యతను అప్పగించారు. జిల్లాకు నిర్ధేశించిన మొక్కల లక్ష్యాన్ని నాటేందుకు కృషి చేస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేయడంతో విత్తనాల పంపిణీకి చర్యలు చేపడుతున్నారు. టేకు వృక్ష జాతి అంతరించిపోయే దశలో ఉండడం, గృహ, ఫర్నీచర్ అవసరాలతో పాటు, ఎక్కువ విలువ కలగడంతో టేకు మొక్కలు నాటేలా ప్రభుత్వం నిర్దేశించింది. ఎలాంటి వాతావరణంలోనైనా టేకు మొక్కలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందునే టేకు మొక్కలను పెంచనుంది. టేకు మొక్కలు మినహాయిస్తే మిగతా పూలమొక్కలు, పండ్ల మొక్కలను పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రధాన రోడ్ల వెంట నాటనున్నారు. టేకుతో పాటు వెదురు, దానిమ్మ, నిమ్మ, జామ, సీతాఫలం, బొప్పాయి, కర్జూరం, నిద్ర గన్నేరు, మల్బర్ వేప, గానుగ, వేప, కదంబ, గుల్‌మొహర్, మారేడు, స్పాంథోడియా, కరివేపాకు, గోరింట, ఉసిరి, చింత, రేగు, ఈత, నేరేడు తదితర మొక్కలు ఈ నర్సరీలో పెంచనున్నారు.

# మంత్రి రోజాకు సుడిగాలి..!





చిత్తూరు :చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలో మంత్రి రోజాకు ఎదురు గాలి వీస్తోంది.. అటు వైసీపీ లోకల్ లీడర్లు ఈ సారి ఆమెకు నగరి టికెట్ దక్కకుండా చేయడానికి తాడేపల్లిలో పావులు కదుపుతుంటే.. మరో వైపు వైసీపీ అభ్యర్థిగా పోటీకి గట్టి కేండెట్ రెడీ అయిపోతున్నారు. ఆ క్రమంలో అక్కడ విచిత్రమైన రాజకీయం కనిపిస్తోంది. వైసీపీ పెద్దలు రోజాను మార్చి రక్తసంబంధీకుల మధ్య పోటీ పెట్టే పరిస్థితి కనిపిస్తుండటం ఆసక్తికరంగా తయారైంది. అసలు రోజా నియోజకవర్గంలో ఏం జరుగుతోంది.. ఆమెకు చెక్ పెట్టడానికి రేసులోకి వచ్చిందెవరు?చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి రోజాకు ఎదురుగాలి వీస్తుందని్ రేసులోకి వచ్చారంట. ముద్దు కృష్ణమ నాయుడు మరణం తర్వాత తొలిరోజుల్లోనే భాను ప్రకాశ్, జగదీష్‌ల మధ్య వారసత్వపు వార్ నడిచింది.. అయితే 2019 భానుకి టీడీపీ టికెట్ ఇవ్వడంతో జగదీష్ సైలెంట్ అయిపోయారు .. ఆ ఎన్నికల్లో ఆయన అన్నకు ప్రచారం కూడా చేయలేదు సరికదా అయన ఓటమికి కృషి చేశారన్న ఆరోపణలున్నాయి.రానున్న ఎన్నికల్లో పోటీకి రెడీ అయిన జగదీష్ టీడీపీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్న టైంలోనే .. లోకేష్ ఈ సారి కూడా భానుదే టికెట్ అని ప్రకటించారు. దాంతో తీవ్ర అసంతృప్తికి గురైన జగదీష్.. టీడీపీ టికెట్ ఇవ్వకపోయినా పోటీలో ఉండటం మాత్రం ఖాయమని అప్పట్లోనే ప్రకటించారు. అప్పటి నుంచి వైసీపీ పెద్దలకు టచ్‌లోకి వెళ్లిన గాలి వారసుడు.. నగరి నుంచి పోటీకి తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారంట. ఆ దిశగా ఆయన సీఎంఓలోని ముఖ్యులను కూడా సంతృప్తి పరిచారంటున్నారు.చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ముందు నుంచి గాలి ముద్దుకృష్ణమనాయుడు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భిన్న ధృవాలుగా ఉంటూ వచ్చారు. రాజకీయంగా విరోధులైనప్పటికీ.. వ్యక్తిగతంగా వారి మధ్య సత్సంబంధాలు ఉన్నాయి.. ఈ నేపథ్యంలో గాలి జగదీష్‌కు పెద్దిరెడ్డితో మంచి పరిచయాలు ఏర్పడ్డాయి. ఆ క్రమంలో పెద్దిరెడ్డి ద్వారా గాలి జగదీష్ నగరి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ పెద్దలు కూడా జగదీష్‌కు అనుకూలంగా ఉన్నట్లు నగరిలో ప్రచారం మొదలైంది. అభ్యర్థిత్వం ఖరారు అయిందని.. ప్రకటించడమే లేటని జగదీష్ అనుచరులు అంటున్నారు.గత ఎన్నికల్లో తన అన్నయ్య భానును ఓడించడంలో జగదీష్ కీలకంగా వ్యవహరించారని.. టీడీపీతో పాటు వైసీపీ శ్రేణులు కూడా అంటుంటాయి. తండ్రితో పాటు గతంలో చాలా కాలం రాజకీయ కార్యకలాపాల్లో యాక్టివ్‌గా తిరిగి ఉన్న జగదీష్ ఆర్థికంగా కూడా బలమైన వ్యక్తి కావడంతో.. భానుకు సరైన ప్రత్యర్థి అతనేనని వైసీపీ పెద్దలు భావిస్తున్నారంట. ఇప్పటికే సీఎంఓ ముఖ్య అధికారి ధనుంజయ రెడ్డితో పాటు వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సైతం ఓకే అన్నారని చెప్తున్నారు.మరోవైపు మంత్రి రోజా కూడా తన ప్రయత్నాలు తానే చేస్తున్నారు .. నియోజకవర్గంలో వివిధ సామాజిక వర్గాల పెద్దలను కలుస్తూ.. తనకు మద్దతివ్వాలని కోరుతున్నారు.. ఇప్పటికే బలిజ మొదలియారు, క్షత్రియ సామాజిక వర్గాలనేతలను కలిసి తనకు అనుకూలంగా పనిచేయమని కోరినట్లు తెలుస్తోంది. అయితే గతంలో విజయపురం మండలం క్షత్రియ సామాజిక వర్గానికి సంబంధించిన బలమైన నేతకు ఎంపీపీ అధ్యక్ష పదవి దక్కకుండా రోజా అడ్డుకున్నారన్న ఆరోపణలున్నాయి .. దాంతో ఆ సామాజిక వర్గం చాలా వరకు రోజాకు వ్యతిరేకంగా ఉందని ప్రచారం జరుగుతోంది.మరోవైపు మొదలియారు సామాజిక వర్గానికి చెందిన పుత్తూరు పట్టణ నాయకురాలికి మొదలియారు కార్పొరేషన్ చైర్మన్ పదవి రాకుండా రోజా అడ్డుకున్నారన్న ప్రచారం కూడా ఉంది. అది కూడా ఆమెకి ఇప్పుడు ఇబ్బందిగా తయారైందట. దానికి తోడు విపక్షాలపై ధ్వజమెత్తడంలో ఉండుండే రోజా.. తరచూ పవన్ కళ్యాణ్‌ని టార్గెట్ చేస్తుంటారు. దాంతో రోజాపై బలిజ సామాజిక వర్గం సైతం ఆగ్రహంగా ఉందని చెప్తున్నారుమొత్తం మీద ఇటు పార్టీలో అసమ్మతితో పాటు.. ఆయా సామాజిక వర్గాలు కూడా రోజాకు వ్యతిరేకంగా ఉండడంతో .. ఆమె ఈ సారి గెలిచే ప్రసక్తే లేదని వైసీపీ సర్వేల్లో తేలిందంట .. దాంతో గాలి జగదీష్ కు అవకాశం కచ్చితంగా వస్తుందని వైసీపీ వర్గాలతో పాటు జగదీష్ వర్గం అంటుంది. అదీకాక సామాజిక సమీకరణలు కూడా జగదీష్‌కి కలిసి వస్తాయంటున్నారు. రాయలసీమ రాజకీయాల్లో రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలదే పెత్తనం కొనసాగుతూ వస్తోంది .. ఈ సారి కమ్మ వర్గం నుంచి ఒకరికి అవకాశమివ్వాలని చూస్తున్న వైసీపీ.. జగదీష్‌నాయుడు వైపు మొగ్గు చూపడం ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా అన్నదమ్ముల సవాల్‌కి నగరి వేదికవ్వనుండటం ఆసక్తికరంగా తయారైంది

# కెసిఆర్ కుటుంబాన్ని జైలుకు పంపాల్సిందే



హైదరాబాద్, అసెంబ్లీ సమావేశాల తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తాను హోంమంత్రిని కావాలని కోరుకుంటున్నానని అన్నారు. శాసనసభ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తనకు అధిష్ఠానం హామీ ఇచ్చిందని.. హోంశాఖ ఇవ్వాలని కోరుతున్నానని చెప్పారు. కేసీఆర్‌ను గద్దె దించేందుకే కాంగ్రెస్‌లోకి వచ్చా. నేను హోంమంత్రి అయితేనే భారాస నేతలు కంట్రోల్‌లో ఉంటారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, సంతోష్‌రావు, జగదీశ్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయం. భువనగిరి, నల్గొండ లోక్‌సభ స్థానాల్లో మా కుటుంబసభ్యులెవరూ పోటీ చేయకూడదనేది మా ఆలోచన. పార్టీ ఆదేశిస్తే పోటీ చేస్తాం. ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపిస్తాం అని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే తెలంగాణ అసెంబ్లీ అవరణలో మాజీ మంత్రి కేటీఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. రాజగోపాల్ రెడ్డిని చూసిన కేటీఆర్ మీకు మంత్రి పదవి ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. మీ లానే మాకు ఫ్యామిలీ ఎఫెక్ట్ పడుతుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఫ్యామిలీ పాలన కాదు.. మంచిగా పని చేస్తే కీర్తి ప్రతిష్టలు వస్తాయని కేటీఆర్ అన్నారు. ఎంపీగా మీ కూతురు కీర్తి పోటీ చేస్తుందా.. సంకీర్త్ పోటీ చేస్తున్నారా? అని కేటీఆర్ అడిగారు. దయచేసి తనను కాంట్రవర్సీలోకి లాగవద్దంటూ రాజగోపాల్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇక అనంతరం అసెంబ్లీ లాబీలో రాజగోపాల్ రెడ్డి మీడియాతో కాసేపు చిట్ చాట్ చేశారు. కేసీఆరే దగ్గరుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపీలోకి పంపుతారన్నారు. వాళ్ళను వాళ్ళు కాపాడుకోడానికి బీజేపీలో బీఆర్ఎస్ వాళు చేరుతారన్నారు. తనకు హోం మంత్రి కావాలని ఉందని.. బీఆర్ఎస్ వాళ్లను జైలుకు పంపాలని కోరికగా ఉందన్నారు.

# చౌకబియ్యంపై అజమాయిషీ ఏదీ



నిజామాబాద్, ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు చేపట్టినా ఆగడం లేదు. రూపాయికే కిలో బియ్యం రావడం, బహిరంగ మార్కెట్లో ధరలు పెరగడంతో ఈ బియ్యాన్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రూపాయి బియ్యం తినడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. ఇదే అదనుగా కొందరు ఈ బియ్యాన్ని సేకరించి దందా చేపట్టారు. చాలామంది తమకు వచ్చిన బియ్యాన్ని షాపుల వద్దే పదిరూపాయలకు చొప్పున అమ్మేసు కుంటున్నారు. రేషన్ డీలర్లు సైతం కార్డుదారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి అంతకంటే ఎక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముతున్నారు. జిల్లా నుంచి రేషన్ బియ్యం మహారాష్ట్ర ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా అవుతోంది. గిరిజన ప్రాంతాల్లో దుకాణదారులు బియ్యాన్ని తీసుకొని బదులుగా ఇతర నిత్యావసర వస్తువులను ఇస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు లారీల ద్వారా రేషన్ బియ్యం, ఇతర వస్తువులు సరఫరా చేస్తారు. ఈ బియ్యాన్ని పెద్ద ఎత్తున తరలించి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వం కఠిన చర్యలు ప్రారంభించినా ఎలాంటి ఫలితం కానరావడం లేదు. ఇటీవల చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తూ సరుకుల పంపిణీని, స్టాక్ నిల్వలను, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా, మిల్లర్లు రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటలు వివరాలను సేకరిస్తున్నారు. పంటల అక్రమ నిల్వలను సైతం పరిశీలిస్తారు. అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకుంటారు. దీంతో ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులు పక్కదారి పట్టే అవకాశాలు ఉండవు. ఎంఎల్ఎస్ పాయింట్లలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి బియ్యం సరఫరా చేసే వాహనాల్లో జీపీఎస్ పరికరాలను అమర్చారు. ఫలితంగా రేషన్ వస్తువులు సక్రమంగా దుకాణాలకు చేరే అవకాశాలున్నాయి. ఇకపోతే చౌక బియ్యం తీసుకుంటున్న కొంతమంది వినియోగిస్తుండగా, మరికొందరు అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. పౌరసరఫరాల శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సైతం రేషన్ దుకాణాలతో పాటు వివిధ ప్రాంతాల్లోని కిరాణ దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన దుకాణాదారులపై కేసులు నమోదు చేస్తున్నాయి. బియ్యం అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రేషన్ దుకాణంలో పంపిణీ చేసిన బియ్యం రీసైక్లింగ్ అయి సన్నబియ్యం రూపంలో అమ్మకాలు సాగిస్తున్నారు. పౌరసరఫరాలశాఖకు మిల్లర్లు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుండగా, వారు రైతుల వద్ద కొనుగోలు చేసిన బియ్యం వివరాలను సైతం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సేకరిస్తుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసే ఇతర వస్తువులు దుకాణాలకు చేరకుండా నిఘా ఉంచుతారు. పంటల అక్రమ నిల్వలపై సైతం వీరు గుర్తిస్తారు. వీరు ప్రతి నెలా ఇందుకు సంబంధిం చిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటారు. అయితే ఎవరెన్ని చర్యలు తీసుకున్నా స్మగ్లర్లు దందా వీడడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

# జగన్ వ్యూహం ఇదేనా?



అమరావతి,వైసీపీ నుంచి ఆ ముగ్గుర్ని రాజ్యసభకు ఎంపిక చేయడం వెనుక వ్యూహాత్మకంగా అడుగులు వేసింది ఆ పార్టీ అధిష్టానం. ఎమ్మెల్యే టికెట్ల విషయంలో గందరగోళానికి కాస్త తెరపడేలా జగన్ జాగ్రత్తలు తీసుకున్నారు.టీటీడీ ప్రస్తుత ఛైర్మన్, ఒంగోలు మాజీ ఎంపీ, జగన్ బాబాయ్ వైవీ సుబ్బారెడ్డిని పెద్దలసభకు పంపాలని జగన్ నిర్ణయించారు. తద్వారా ప్రకాశం జిల్లాలో ఎమ్మెల్యేల సీట్ల గందరగోళానికి తెరదించే ప్రయత్నం చేశారాయన. తన కుమారుడికి ఒంగోలు ఎంపీ టికెట్ అడుగుతున్నారు వైవీ సుబ్బారెడ్డి. సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికే మళ్లీ ఛాన్సివ్వాలని ఆయనతో పాటు, సీనియర్ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైవీని రాజ్యసభకు పంపిండం ద్వారా.. ఆయన కుమారుడు విక్రాంత్‌రెడ్డికి ఎంపీ టికెట్ ఇచ్చేది లేదని నాయకత్వం చెప్పకనే చెప్పినట్టయింది.ఇక, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఈసారి అసెంబ్లీ టికెట్ కోసం పట్టు పడుతున్నారు. కానీ కుదరదని నాయకత్వం తేల్చి చెప్పి.. ఆయన్ను పెద్దల సభకు పంపించాలని నిర్ణయించారు. దళిత నాయకుల నియోజకవర్గాల్లోనే మార్పులు చేస్తూ.. ఆ సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారనే ప్రచారానికి తెరదించే ప్రయత్నం చేశారు జగన్మోహన్ రెడ్డి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై చర్చ.. ఏపీ అసెంబ్లీ వాయిదావైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు పేర్లు ఎప్పటినుంచో ప్రచారంలో ఉన్నప్పటికీ.. సడెన్‌గా తెరపైకి వచ్చిన నాయకుడు మేడా రఘునాథ్ రెడ్డి. అన్నమయ్య జిల్లా రాజంపేట సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి సోదరుడు ఈ రఘునాథ్ రెడ్డి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ నుంచి ఉమ్మడి కడప జిల్లాలో ఒకే ఒక్క ఎమ్మెల్యేగా గెలిచిన మల్లికార్జున్ రెడ్డి.. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచారు. ఇప్పుడాయనకు అధిష్టానం మొండిచెయ్యి చూపించింది. అక్కడ మాజీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పేరును ప్రకటించారు.మేడా ఇతర పార్టీలతో టచ్‌లోకి వెళ్లారనే ప్రచారం జోరుగా సాగింది. ఆర్థికంగా స్ట్రాంగ్ ఫ్యామిలీని దూరం చేసుకునేందుకు జగన్ ఇష్టపడలేదనే సంకేతాలు పంపారు. దీంతో ఆయన సోదరుడు రఘునాథ్‌రెడ్డి రాజ్యసభకు పంపడం ద్వారా మేడా ప్రాధాన్యత పెంచామని కేడర్ చెప్పుకునే అవకాశం కలిగింది. పైగా, మేడా ఫ్యామిలీకి టీటీడీ బోర్డులోను ప్రాతినిథ్యం కల్పించిన విషయాన్ని వైసీపీ నాయకులు గుర్తు చేస్తున్నారు.

# పులుల హత్య తరవాత అధికారుల అప్రమత్తం



ఆదిలాబాద్,అడవుల సంరక్షణపై అధికారులు రంగంలోకి దిగి సమీప గ్రామస్థులను చైతన్యం చేస్తున్నారు. వారే రక్షకులగా ఉండాలని సూచిస్తున్నారు. ఇటీవల పులలపై విషప్రయోగం జరిగిన నేపథ్యంలో అలాంటి చర్యలకు పాల్పడకుండా హెచ్చరిస్తున్నారు. అడవిలో పోడు వ్యవసాయం, కలప స్మగ్లింగ్ కోసం విలువైన చెట్లను నరికివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవులను నరికివేస్తూ పోతే రాజస్థాన్ రాష్ట్రంలా చివరకి ఎడారులే మిగులుతాయన్నారు. అడవులను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. అడవుల్లో సంచరించే జంతువులను వేట పేరుతో చంపుతున్నారని, జంతువులు కూడా స్నేహభావంతో మెదులుకుంటాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచిస్తున్నాచారు. అడవులను, అడవి జంతువులను సంరక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని అన్నారు. అడవుల పరిస్థితి, ప్రభుత్వం చేపడతున్న చర్యలు, కలప స్మగ్లింగ్‌పై కొత్తగా వచ్చిన చట్టాలను గురించి డీఎఫ్‌వో వివరించారు. కలప స్మగ్లింగ్‌ను అరికట్టి అడవులను కాపాడుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఇదే క్రమంలో జిల్లాలో కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో ఆరు కొత్త చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి సాయుధ పోలీసుల సహకారంతో అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంతో కొన్ని రోజులుగా కలప రవాణాకు అడ్డుకట్ట పడినట్లయింది. కొన్ని సంవత్సరాలుగా చెట్లను నరికివేస్తూ కలపస్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారు. కొందరు సామిల్ వ్యాపారులకు స్థానికులు లారీలు, వ్యాన్‌లలో కలపను తరలిస్తున్నారు. దట్టమైన అడవులు ఉండగా.. వీటిలో విలువైన టేకు చెట్లు ఉన్నాయి. ఈ గ్రామాలకు చెందిన పలువురు కలప నరికివేత ప్రధాన వృత్తిగా ఎంచుకున్నారు. వీరిలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉంది. చదువుకోకపోడవడంతో పాటు వారి పిల్లలను సైతం చదివించడానికి ఇష్టపడడం లేదు. దీంతో పిల్లలు పెద్దయిన తర్వాత తమ కుటుంబ సభ్యులతో పాటు చెట్ల నరికివేతకు పాల్పడుతున్నారు. ఫలితంగా దట్టమైన అడవులు అంతరించి పోతున్నాయి. అడవులు అంతరించి పోకుండా అధికారులు అవసరమైన అన్ని చర్యలూ తీ సుకుంటున్నారు. ఇందులో భాగంగా అడవులకు సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు కలపను నరికివేయకుండా హెచ్చరికలు చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వ్యవసాయ, అటవీ, మైనార్టీ, విద్యాశాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యువకులకు వృత్తి పరమైన శిక్షణ తాపీమేస్త్రీ, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, వెల్డింగ్, కుట్టుశిక్షణ లాంటి వాటిల్లో శిక్షణ ఇస్తారు. వైద్య ఆరోగ్యశాఖ వారితో పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. వారికి వ్యవసాయపరంగా అవసరమైన సహాయ, సహకారాలు అందించనున్నారు. ఈ అవకాశాలన్ని వినియోగించు కోవాలని సూచిస్తున్నారు.

# శ్రీనుకు బెయిల్ రావడం ఆనందాయకం



అమరావతి,కోడి కత్తి కేసులో జనపల్లి శ్రీనివాసరావుకు బెయిల్ రావటం అభినందనీ యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. దీనిపై స్పందించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓ దళిత బిడ్డ పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమానుషంగా వ్యవహరిం చారని, కోడి కత్తి కేసు ద్వారా జగన్ అబద్దాలతో లబ్ది పొంది సీఎం అయ్యారని విమర్శించారు. శ్రీనుకు న్యాయస్థానం బెయిల్ ఇవ్వటాన్ని తెలుగుదేశం స్వాగతిస్తోందని అచ్చెన్నాయుడు అన్నారు. కాగా ఎట్టకేలకు కోడికత్తి శ్రీనుకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. కోడికత్తి కేసులో నిందితుడు జనపల్లి శ్రీనివాసరావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాలు మీడియాతో మాట్లాడొద్దని, ర్యాలీలు, సభల్లో పాల్గొనవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తీర్పుపై దళిత, పౌర సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. శ్రీను ఐదేళ్లుగా జైలులో మగ్గుతున్న విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి శ్రీను కుటుంబసభ్యులు అనేకమార్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నివాసానికి వెళ్లినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ క్రమంలో తనకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ జైలులోనే దీక్ష చేశాడు. ఆరోగ్యం క్షీణించడంతో అధికారులు జైలులోని అతనికి చికిత్సను అందించే ఏర్పాట్లు చేశారు. మరోవైపు కోడికత్తి శ్రీను తల్లి, సోదరుడు సైతం నిరాహార దీక్ష చేశారు. న్యాయం కోసం ఎంతగానో పోరాడారు. మొత్తానికి కోడికత్తి శ్రీనుకు ఈరోజు షరతులతో కూడిన బెయిల్ వచ్చింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com